ప్రతి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
గుంటూరు పల్నాడు
మంగళవారం 24 ఫిబ్రవరి 2026 - పేజీలు 10




# అర్జీలు నిర్ణీత సమయంలో పరిష్కరించాల్సిందే

- కొంత మంది అధికారులు ఇంకా పూర్తి స్థాయిలో శ్రద్ధ వహించాలి
- జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా ఆదేశం

గుంటూరు, కలెక్టరేట్ మేజర్ న్యూస్ : అర్జీలు నిర్ణీత సమయంలో పరిష్కరించాల్సిందేనని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక, రెవెన్యూ క్లినిక్ లను జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, జిల్లా రెవిన్యూ అధికారి ఎన్.ఎస్.కె.ఖాజావలిలతో కలిసి సోమవారం ఎస్ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పి.జి.ఆర్.ఎస్‌లో అందిన ప్రతి అర్జీని పక్కాగా పరిష్కారం చేయాలన్నారు. కొంత మంది అధికారులు ఇంకా పూర్తి స్థాయిలో శ్రద్ధ వహించాలని స్పష్టం చేశారు. నిర్దేశ సమయంలో పరిష్కరించాలని, నిర్దేశ సమయానికి తరువాత పరిష్కరించే వారిపై చర్యలు తప్పవని వెల్లడించారు. నిర్దేశ సమయానికి మించి ఉంచాల్సిన అవసరం ఏమిటని ప్రశ్నించారు. నిర్దేశ సమయం తరువాత వరకు ఎందుకు వెళుతుందన్నారు. అటువంటి అధికారులకు నోటీస్ లు ఇస్తామని పేర్కొన్నారు.

3 లో

- నిర్మాణాలు మధ్యలోనే వదిలేసిన కాంట్రాక్టర్లపై కేసులు నమోదు చేయండి
- అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా

## ఆప్షన్ 3 ఇళ్లు నిర్మించని

# కాంట్రాక్టర్లను బ్లాక్ లిస్ట్ చేయండి




నరసరావుపేట రూరల్ మేజర్ న్యూస్ : పేదలకు మంజూరైన ఇళ్లకు సంబంధించి ఆప్షన్ 3 విధానంలో నిర్మాణాలు మధ్యలోనే వదిలేసిన కాంట్రాక్టర్లపై కేసులు నమోదు చేసి, తదుపరి కాంట్రాక్టుల్లో పాల్గొనకుండా బ్లాక్ లిస్ట్ చేయాలని జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా అధికారులను ఆదేశించారు. సోమవారం మధ్యాహ్నం స్థానిక కలెక్టరేట్ లోని ఎస్సార్ శంకరన్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు ఇళ్ల నిర్మాణాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో రిజిస్ట్రేషన్ పత్రాలు లేని స్థలంలో ఇళ్లు నిర్మిస్తున్న వారి వివరాలు అందిస్తే రెవెన్యూ శాఖతో సర్వే చేయించి

మిగతా 02

## బడ్జెట్‌లో మైనారిటీలకు అధిక ప్రాధాన్యం

**అమరావతిలో హజ్ హౌస్ నిర్మాణంపై సభకు విన్నవించిన ఎమ్మెల్యే**

**గుంటూరు మేజర్ న్యూస్ :** మైనారిటీల అభ్యున్నతి, ఆర్థిక అభివృద్ధికి అహర్నిశలు పాటుపడే గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనారిటీస్ కమిటీ చైర్మన్ నసీర్ మరోసారి అసెంబ్లీ సాక్షిగా ముస్లిం మైనారిటీ కోసం గళం వినిపించారు. కూటమి ప్రభుత్వం బడ్జెట్ లో మైనారిటీలకు కేటాయించిన నిధులపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ధన్యవాదాలు తెలుపుతూనే మరో వైపు మైనారిటీలకు మరిన్ని పథకాలు, అవసరాల గురించి సభలో ప్రస్తావించారు. మైనారిటీల సంక్షేమం, న్యాయశాఖ అనే అంశంపై సోమవారం అసెంబ్లీలో ఎమ్మెల్యే నసీర్ మాట్లాడారు. అమరావతిలో హజ్ హౌస్ నిర్మాణం ఆవశ్యకత వివరిస్తూనే మైనారిటీల కోసం విద్య, ఉపాధి, రివాల్వింగ్ ఫండ్ వంటి అంశాలకు బడ్జెట్ లో కేటాయింపులపై హర్షం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో 78 గురుకులాలకు నిధులు

3 లో

# ఆత్మ విశ్వాసంతో ముందుకు సాగాలి



**ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సలహాదారు సీతా శర్మ**

తాడేపల్లి మేజర్ న్యూస్: మహిళలు ఆత్మ విశ్వాసంతో ముందుకు సాగాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సలహాదారు సీతా శర్మ అన్నారు. సోమవారం నాడు స్థానిక వడ్డేశ్వరంలోని కెఎల్ యూనివర్శిటీలో

మిగతా 3లో



## మెరుగైన సేవలతో

# రైతు శ్రేయస్సుకై శ్రమిస్తాం

- ప్రభుత్వ భరోసాతో విదేశీయులతో వ్యాపారం
- రైతులకు అందుబాటులోకి నాణ్యమైన భోజనం, మెరుగైన వైద్య సేవలు
- మిర్చి యార్డ్ చైర్మన్ కుర్ర అప్పారావు

**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్:** గుంటూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ అభివృద్ధి కొరకు ప్రత్యేక ప్రణాళికతో నాణ్యమైన సేవలను అందిస్తూ రైతాంగ శ్రేయస్సు కోసం శ్రమిస్తామని గుంటూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుర్ర అప్పారావు సోమవారం విలేకరులతో తెలిపారు. రైతులకు సేవలు అందించే విషయము ఎక్కడ రాజీ పడేది లేదని

మిగతా 03

# గోల్డెన్ ఫార్చ్యూన్ అపార్ట్మెంట్ డ్రైనేజీ సిస్టంను వెంటనే ఏర్పాటు చేయండి

**- రూ.లక్షల ఖర్చుపెట్టి ప్లాట్లు కొని అనారోగ్యానికి గురవుతున్నాం**
**- గ్రీవెన్స్ లో డ్రైనేజీ సమస్యపై కమిషనర్ కు ఫిర్యాదు**



**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్:** అమరావతి రోడ్డులోని ఐడి హాస్పిటల్ ఎదురు రోడ్డులో గోల్డెన్ ఫార్చ్యూన్ అపార్ట్మెంట్ లో నివాసం ఉండే ప్లాట్ ల ఓనర్లు సరైన డ్రైనేజీ సమస్య లేక అనారోగ్య సమస్యలను కొని తెచ్చుకుంటున్నామని గుంటూరు నగరపాలక సంస్థ అధికారులు వెంటనే జోక్యం చేసుకొని గోల్డెన్ ఫార్చ్యూన్ అపార్ట్మెంట్ లోని మురుగుపారుగుదలకు సరైన పద్ధతిలో డ్రైనేజ్ సిస్టం ఏర్పాటు చేయాలని గోల్డెన్ ఫార్చ్యూన్ అపార్ట్మెంట్ లో నివాసం ఉంటున్న ప్లాట్ల యజమానులు సోమవారం నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేసినట్లు విలేకరులతో తెలిపారు. పెద్దపెద్ద అపార్ట్మెంట్స్ నిర్మాణాలకు అవకాశం కల్పించిన అధికారులు పెద్ద మొత్తంలోనే పందులు వేస్తూ కూడా కనీసమైన మౌలిక సదుపాయాలు కల్పించడంలో ఘోరంగా విఫలం అవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. నగరం వేగంగా అభివృద్ధి చెందుతూ అపార్ట్మెంట్ కల్చర్ పెరుగుతున్న ఇటువంటి పరిస్థితులలో మౌలిక సదుపాయాలు కల్పించడంలో నిర్లక్ష్యం వహించిన కిందిస్థాయి సిబ్బంది అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. అన్ని రకాల మౌలిక సదుపాయాలు నియమ నిబంధనలు మేరకు ఏర్పాటు చేసే అవకాశం ఉన్న వాటికి మాత్రమే భవన నిర్మాణాలకు అనుమతులు ఇచ్చి పన్నులు రాబట్టుకోవాలని సూచించారు. లక్షలు కోట్లు ఖర్చుపెట్టి కొనుగోలు చేసిన ఫ్లాట్ల యజమానులు కనీసం లేక అధికారులు సహకారం అందుకు ఇబ్బందులకు మానసిక వేదనకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అపార్ట్మెంట్లో సుమారు 150 మంది నివసిస్తున్నారని, ఇందులో పిల్లలు, వృద్ధులు కూడా ఉన్నారని వివరించారు. ఈ అపార్ట్మెంట్ పూర్తిగా నిర్మాణం జరిగిన అనంతరమే ఇక్కడ నివాసం ఉంటున్నామని, అప్పటినుండే అపార్ట్మెంట్ నకు సరైన డ్రైనేజీ సౌకర్యం లేక అనేకమైన ఇబ్బందులు గురవుతున్నామని, జీన్స్ అధికారులకు పదేపదే చెప్పినప్పటికీ ఈ సమస్యను పట్టించుకోవడానికి ఆసక్తి చూపడం లేదని విమర్శించారు. చాలాసార్లు మేము కార్పొరేషన్ ఆఫీస్ కి వచ్చి గ్రీవెన్స్ లో తెలియజేయడం జరిగిందన్నారు. అయినప్పటికీ ఈ అపార్ట్మెంట్ కు సరైన డ్రైనేజీ సౌకర్యం లేక నీరు నిలిచిపోయి దుర్గంధమైన వాసన వచ్చి దోమల వలన అనేక రోగములతో అపార్ట్మెంట్ వాసులు సతమతమవుతున్నామని తెలిపారు. సత్వరమే నగర కమీషనర్ జోక్యం చేసుకొని ఈ అపార్ట్మెంట్ కు ఉన్న డ్రైనేజీ సమస్యలను పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని పత్రికా ముఖంగా విజ్ఞప్తి చేశారు. ఫిర్యాదు చేసిన వారిలో శ్రీనివాసరావు, మోహన్ బాబు తదితరులు ఉన్నారు.

# మార్చి 27 గుంటూరులో శ్రీరామ నవమి శోభాయాత్ర

**- పాత గుంటూరు వెంకటేశ్వర స్వామి గుడి నుండి ప్రారంభం**
**- బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి దర్శనపు శ్రీనివాస్**

**గుంటూరు మేజర్ న్యూస్ :** శ్రీరామ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో జరిగిన విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశంలో వచ్చే నెల మార్చి 27వ తారీకు జరిగే శ్రీరామనవమి శోభాయాత్ర సాయంత్రం నాలుగు గంటల 12 నిమిషాలకు పాత గుంటూరు మణి హోటల్ సెంటర్ దగ్గర ఉన్నటువంటి శ్రీ వెంకటేశ్వర స్వామి గుడి దగ్గర నుండి ప్రారంభమై గోరంట్ల వెంకటేశ్వర స్వామి గుడి దగ్గరికి ముగుస్తుందని నిర్వాహక కమిటీ, బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి దర్శనపు శ్రీనివాస్ తెలిపారు. సంఘ పరివార్ క్షేత్రాలు, స్వామీజీల ఆశీస్సులతో హిందూవుల ఏకత్వశీ చాటుతూ ఈ శోభాయాత్ర నిర్వహిస్తామని సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు. హిందూ ధర్మ ఆచారశీ ప్రకారం ఉదయం ప్రతి హిందూ కుటుంబం తమ ఇళ్లల్లో కళ్యాణ పూజాది కార్యక్రమాలు ముగించుకొని సాయంత్రం కుటుంబ సమేతంగా ఈ శోభాయాత్రలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో కరపత్ర ఆవిష్కరణకు ముఖ్య అతిథిలుగా యోగి శ్రీనివాస ప్రభు స్వామీజీ, బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి దర్శనపు శ్రీనివాస్, మాగంటి సుధాకర్ యాదవ్ పాల్గొన్నారు.



విశ్వహిందూ పరిషత్ గుంటూరు జిల్లా అధ్యక్షులు నిరంజన్, కార్యదర్శి మాధవ్ శర్మ, శ్రీరామ్ ఉత్సవ సమితి శోభాయాత్ర నిర్వహణ కమిటీ అధ్యక్షులు అంకరాజు శశాంక్ శర్మ, ప్రధాన కార్యదర్శులు భూపతి ఈశ్వర్, యక్కాల సాయి, యడ్ల హిమగిరి, కోశాధికారులు రామరాజు త్రికోటేశ్వరరావు ఇమ్మడి శ్రీనివాస్ కంచభట్ల హర్షవర్ధన్ శాస్త్రి, తూనుగుంట్ల రాజేష్,లక్ష్మి నామాంజదాసి, గోనుగుంట్ల శ్రీకాంత్, బండి లక్ష్మణ్, చిరుమామిళ్ల గోపి, లక్ష్మి భవాని,ఆర్ స్ స్ , వి హెచ్ పి, ధార్మిక సంఘాల ప్రతినిధులు కార్యకర్తలు ఈ సమావేశంలో 125 మంది పాల్గొన్నారు.

# ఏబీసి సెంటర్ నిర్మాణపనులను వేగంగా చేపట్టాలి

**- నగర కమిషనర్ కె.మయూర్ అశోక్**



**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** గుంటూరు నగరంలో వీధి కుక్కలకు యాంటీ బర్త్ కంట్రోల్ ( ఏబీసి), యాంటీ ర్యాబీస్ వ్యాక్సినేషన్ కోసం సెంటర్ నిర్మాణపనులను వేగంగా చేపట్టాలని, ఇప్పటికే ఏజన్సీకి వర్క్ ఆర్డర్ కూడా ఇచ్చినందున పనుల్లో జాప్యం జరగడానికి వీలు లేదని నగర కమిషనర్ కె.మయూర్ అశోక్ ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. సోమవారం పొన్నూరు రోడ్ లో నిర్మాణంలోని ఏబీసి సెంటర్, సుద్దపల్లి డొంకలోని ఎస్టీపీ సెంటర్లను పట్టణ ప్రణాళిక, ఇంజినీరింగ్, ప్రజారోగ్య అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, ఏబీసి సెంటర్ పనులను నిర్దేశిత మార్గదర్శకాల మేరకు వేగంగా చేపట్టాలన్నారు. సెంటర్ లో ఏబీసి అనంతరం ఫీడింగ్ పాయింట్స్, నీరు, వైద్యులు, సిబ్బందికి విశ్రాంతి గదులు వేరువేరుగా నిర్మాణం చేయాలన్నారు. అలాగే నగరంలో వీధి కుక్కల సమస్యలపై ఫిర్యాదులు అందిన ప్రాంతాలను వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ పరిశీలించాల న్నారు. ఎస్ఎస్ ల వారీగా వీధి కుక్కలకు ఫీడింగ్ జోన్ల ఏర్పాటు కోసం స్థలాలపై వివరాలు తీసుకోవాలని, వాటి మేరకు తగిన చర్యలు తీసుకుంటామన్నారు. పొన్నూరు రోడ్ లో జిఎంసి స్థలాలపై సర్వే చేసి నివేదిక ఇవ్వాలని ఏసిపిని ఆదేశించారు. అనంతరం సుద్దపల్లి డొంకలోని సీవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ ని పరిశీలించి, ప్లాంట్ పూర్తి స్థాయిలో ఫంక్షనింగ్ లో ఉండాలన్నారు. నగరంలో మరమత్తుకు గురైన యుజిడి లైన్లపై నివేదిక ఇవ్వాలని ఎస్ఈని ఆదేశించారు. ఫీకల్ స్లెడ్జి ట్రీట్మెంట్ ప్లాంట్ ని పరిశీలించి, ప్రైవేట్ సెప్టిక్ ట్యాంకర్లు రోడ్ల పక్కన వేయకుండా తప్పనిసరిగా ప్లాంట్ కే ఇచ్చేలా వారితో మాట్లాడాలని ప్రజారోగ్య అధికారులను ఆదేశించారు. ఎస్టీపీ నుండి అవుట్ ఫాల్ డ్రెన్ కి సైడ్ వాల్ నిర్మాణం చేయాలన్నారు. పర్యటనలో ఎస్ఈ వెంకటేశ్వరరావు, డిసిపీ సూరజ్ కుమార్, ఎంహెచ్ఓ డాక్టర్ లక్ష్మీ నారాయణ, ఈఈలు సుందర్రామిరెడ్డి, విష్ణు, విఎఎస్ డాక్టర్ నాగేశ్వరరావు, డిఈఈలు శ్రీనివాస్, సతీష్ కుమార్, ఎస్ఎస్ ఆయూబ్ ఖాన్, సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ స్పెషలిస్ట్ అనిల్ కుమార్ పాల్గొన్నారు.

# ఘనంగా రోటరీ క్లబ్ 121 వ వార్షికోత్సవం



**తెనాలి, మేజర్ న్యూస్ :** రోటరీ క్లబ్ ఇంటర్నేషనల్ 121 గా వార్షికోత్సవ వేడుకలు పెదరా వూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమ వారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ఇంటరాక్ట్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రోటరీ 3150 అసిస్టెంట్ గవర్నర్ ఈదర వెంకట పూర్ణచంద్ మాట్లాడుతూ ఉన్నతమైన సర్వీస్ సెల్ఫ్ నినాదంతో ప్రపంచానికి ఆశాదీపంగా నిలుస్తున్న రోటరీ అంతర్జాతీయ 121వ వార్షికోత్సవం జరుపుకోవడం గర్వంగా ఉందన్నారు. రోటరీ క్లబ్ ఆఫ్ తెనాలి వైకుంటపురం అధ్యక్షుడు నల్లూరి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ 1905 నుండి నేటి వరకు మానవత దృక్పథంతో కోట్లాదిమంది జీవితాల్లో వెలుగులు నింపుతున్న రోటరీకి హృదయపూర్వక పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. పోలియో రహిత ప్రపంచం నుండి స్వచ్ఛమైన నీటి సరఫరా వరకు రోటరీ సేవలు చరస్మరణీయం 121 ఏళ్ల ఘన కీర్తికి నమస్సుమాంజలి తెలుపుతూ సమాజ సేవలో రోటరీ క్లబ్ సభ్యుల అంకితభావానికి నాయకత్వానికి అభినందనలు తెలిపారు. 121 వ ఏట మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని రోటరీ క్లబ్ ఆఫ్ తెనాలి వైకుంటపురం ప్రెసిడెంట్ ఎలెక్ట్ గుమ్మడి ప్రసాద్ కోరారు. కార్యక్రమంలో రోటరీ సభ్యులు పెదరావూరు ఉన్నత పాఠశాల ఇంటర్నెట్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.



# సిఐ విక్రమసింహాపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

గురజాల మేజర్ న్యూస్: కర్నూలు లో ఓ కేసు విషయమై పోలీసుస్టేషను కు వెళ్లిన బార్ అసోసియేషన్ న్యాయవాది ఎం పవన్ కుమార్ పై దాడి చేసిన సిఐ విక్రమసింహా పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కోట శ్రీనివాసరావు ఆధ్వర్యం లో న్యాయవాదులు కోర్టు ప్రాంగణం నుండి మెయిన్ గేటు వరకు ర్యాలీ నిర్వహించారు కోర్టు విధులను బహిష్కరించారు ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు చల్లా రామిరెడ్డి కె వి నాగార్జున బి ఎన్ వి హనుమంతరావు కొంగర హరిసత్యనారాయణ బారెడ్డి నాగిరెడ్డి మందపాటి శ్రీనివాసరెడ్డి డి వి రాధాకృష్ణ మూర్తి పి హుస్సేన్ ఖాన్ కె ప్రభుదాసు కనకం ఆదినారాయణ ఆచంట శ్రీనివాసరావు జక్కా చెన్నకేశవరావు చీతిరాల కోటేశ్వరరావు ఎం ప్రసాదరావు కత్తి చలమరాజు కర్రా చిన కోటేశ్వరరావు కావూరి రామకృష్ణ నిమ్మల శ్యామలాదేవి డి లింగరాజు బి జ్ఞానసుందరి వై నరసింహారెడ్డి సి హెచ్ సురేష్ బుసా రామాంజనేయులు సైదా అనిల్ సి హెచ్ తిరుమలేశ్వరావు కె నాగలక్ష్మీ ఝాన్సీ కె మణిదీప్ పేరుపోగు సురేష్ కె సువర్ణ కుమార్ జక్కా అనిల్ షేక్ నాగూర్ మస్తాన్ తాళ్లూరి సాల్మన్ రాజు బి చిన సైదులు తదితరులు ఉన్నారు.

# గురజాల రైల్వే స్టేషన్‌లో గుర్తు తెలియని మహిళమృతి



**గురజాల మేజర్ న్యూస్:** పలనాడులో విషాదంగురజాల సమీపంలో రైలు కిందపడి మహిళ మృతి వివరాలలోకి వెళితే, పల్నాడుజిల్లాలో విషాద ఘటన చోటుచేసుకుంది. గురజాల రైల్వే స్టేషన్ సమీపంలో మాచర్ల నుంచి విజయవాడకు వెళ్తున్న ప్యాసింజర్ రైలు కిందపడి వీరిశెట్టి వైష్ణవి (29) అనే మహిళ మృతి చెందింది. ఆమె ప్రైవేట్ టీచర్‌గా పనిచేస్తున్నట్లు సమాచారం. ఘటన కుటుంబ కలహాల నేపథ్యంలో జరిగి ఉండవచ్చని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సమాచారం అందుకున్న స్థానికులు వెంటనే ఆమెను ఆసుపత్రికి తరలించగా, అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. కేసు నమోదు చేసిన రైల్వే పోలీసులు ఇది ఆత్మహత్యా లేదా ఇతర కారణాల వల్ల జరిగిందా అనే కోణంలో దర్యాప్తు కొనసాగిస్తున్నారు. మరిన్ని తాజా వార్త విశేషాల కొరకు ఎంపీజే న్యూస్ ఛానల్ ని చూస్తూ ఉండండి.

# అర్జీలు నిర్ణీత సమయంలో పరిష్కరించాల్సిందే



మొదటి పేజీ తరువాయి

పి.జి.ఆర్.ఎస్ ప్రాధాన్యత గుర్తించక జాప్యం చేయడం, అలసత్వం వహించడం జరిగితే అటువంటి అధికారులపై ఆ శాఖ అధిపతికి నివేదిక అందిస్తామని అన్నారు.

**ఐ.వి.ఆర్.ఎస్ లో సానుకూల దృక్పథం రావాలి**

ప్రభుత్వం ఐ.వి.ఆర్.ఎస్ విధానంలో ప్రభుత్వం అమలు చేస్తున్న పథకలపై అభిప్రాయాలను సేకరిస్తుందని జిల్లా కలెక్టర్ చెప్పారు. ప్రజలకు సంతృప్తికర సేవలు అందించాలని సూచించారు. ఎక్కడ లోపం ఉంటే అక్కడ నుండి సానుకూల అభిప్రాయం వ్యక్తం కాదని, దీనిని దృష్టిలో పెట్టుకుని క్షేత్ర స్థాయిలో ప్రతి అంశాన్ని నిశితంగా పరిశీలించాలని ఆదేశించారు. రెవిన్యూ అంశాలపై తహసీల్దార్లు మరింత శ్రద్ధ వహించాలని ఆదేశించారు. తాగునీరు, పారిశుధ్యం, సమస్యల పరిష్కారం, సేవలు అందించడం తదితర అన్ని విభాగాలలో పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. జిల్లాలో పి.జి.ఆర్.ఎస్ కు మొత్తం 558 అర్జీలు అందాయి. అందులో జిల్లా కలెక్టర్ నేతృత్వంలో జరిగిన పి.జి.ఆర్.ఎస్ కు 240, పోలీస్ సూపరింటెండెంట్ పి.జి.ఆర్.ఎస్ కు 215 అర్జీలు, గుంటూరు రెవిన్యూ డివిజన్ పరిధిలో 9 అర్జీలు, తెనాలి రెవిన్యూ డివిజన్ పరిధిలో 16 అర్జీలు, గుంటూరు నగర పాలక సంస్థకు 56, మిగిలిన మున్సిపాలిటీల పరిధిలో 10 అర్జీలు అందాయి.

**దివ్యాంగుల వద్దకే కలెక్టర్...**

పి.జి.ఆర్.ఎస్ కు విచ్చేసిన దివ్యాంగుల వద్దకే జిల్లా కలెక్టర్ నేరుగా వెళ్లి కలసి వారి సమస్యలు తెలుసుకోవడం జరిగింది. గుంటూరు ఆనందపేట ఎనిమిదవ లైన్ కు చెందిన ఇక్బాల్ సుతానా రెండు ఊపిరితిత్తులు పనిచేయక వైద్య పరంగా అమర్చిన పరికరంతో జీవిస్తున్నారు. ఆమె కుమారుడు పి.జి.ఆర్.ఎస్ కు సుతానాను తీసుకురావడంతో, ఆమె వివరాలు తెలుసుకుని వెంటనే జిల్లా కలెక్టర్ నేరుగా వెళ్లి అర్జీని తీసుకున్నారు. వైద్య పింఛను కింద మంజూరుకు చర్యలు తీసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని ఆదేశించారు. పెదకాకాని వెంకట కృష్ణా పూరంకు చెందిన మేడూరు గోపి వినతి పత్రం సమర్పిస్తూ ఉప్పలపాడు వద్ద సాగు నీటి కాలువపై వంతెన నిర్మాణం చేపట్టాలని కోరారు. గుంటూరు ఏటుకూరుకు చెందిన ఎన్. శ్రీలత అర్జీని సమర్పిస్తూ నగర పాలక సంస్థలో ఇంటి నిర్మాణ పనికి ఆమోదానికి దరఖాస్తు సమర్పించగా దీర్ఘకాలంగా పెండింగ్ లో పెడుతున్నారని తెలిపారు. కొరటిపాడు కు చెందిన పలువురు యువత ఉద్యోగం ఇప్పిస్తామని కొంత మంది డబ్బులు తీసుకున్నారని, డబ్బులు తిరిగి ఇప్పించి న్యాయం చేయాలని కోరారు. ఫిరంగిపురం మండలం నుంచి పలువురు వినతి పత్రం సమర్పిస్తూ ప్రభుత్వ భూముల్లో ఆక్రమణలను తొలగించాలని కోరారు. మేడికొండూరు మండలం మంగళగిరి పాలెం కు చెందిన షేక్ ఫరీద్ బుడ అర్జీని సమర్పిస్తూ వికలాంగ పింఛను మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ డివిజనల్ అధికారి శ్రీనివాస రావు, డిప్యూటీ కలెక్టర్ లు గంగ రాజు, లక్ష్మి కుమారి, శ్రీనివాస్, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి వి.జ్యోతి బసు, జిల్లా పంచాయతీ అధికారి బి.వి. నాగ సాయి కుమార్, డి.ఆర్.డి.ఏ ప్రాజెక్టు డైరెక్టర్ టి. విజయ లక్ష్మి, పశు సంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు కె.వి.వి సత్యనారాయణ, ఉద్యాన శాఖ ఉప సంచాలకులు రవీంద్ర బాబు, వ్యవసాయ మార్కెటింగ్ శాఖ సహాయ సంచాలకులు సత్యనారాయణ చౌదరి, జిల్లా ఉపాధి కల్పన అధికారి డి.దుర్గా భాయి, జిల్లా విద్యా శాఖ అధికారి డా. షేక్ సలీం భాషా తదితరులు పాల్గొన్నారు.

## ఆప్షన్ 3 ఇళ్లు నిర్మించని

# కాంట్రాక్టర్లను బ్లాక్ లిస్ట్ చేయండి

మొదటి పేజీ తరువాయి



ఎన్వోసీలు ఇస్తామన్నారు. గ్రామాల్లో ఇళ్లు మంజూరైన ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా టాయిలెట్ నిర్మించుకునేలా చూడాలన్నారు. పీఎం ఆవాస్ యోజన గ్రామీణ్ బకాయిలు లబ్ధిదారులకు చెల్లింపులతో సంబంధం లేకుండా స్టేజ్ అప్ డేషన్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ హౌసింగ్ పీడీ ఎన్వీ ప్రసాద్, ఈఈ శివలింగం, డీఎల్డిఓ వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మెరుగైన సేవలతో

# రైతు శ్రేయస్సుకై శ్రమిస్తాం

మొదటి పేజీ తరువాయి

రైతులకు అందుబాటులోకి నాణ్యమైన భోజనం, మెరుగైన వైద్య సేవలు తేల్చి చెప్పారు.

**ప్రభుత్వ భరోసాతో విదేశీయులతో మిర్చి వ్యాపారం..**

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల భరోసాతో విదేశాలలో ఉన్న తెలుగు వారితో కలిసి గుంటూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ద్వారానే మిర్చి ఎగుమతులతో మిర్చి వ్యాపారాన్ని కొత్త పుంతలు తొక్కించనున్నట్లు చైర్మన్ కుర్ర అప్పారావు తెలిపారు. ఇప్పటికే సింగపూర్ థాయిలాండ్ చైనా లాంటి విదేశాలలో ఉన్న తెలుగువారితో వ్యక్తిగతంగానే సంప్రదింపులు జరుగుతున్నట్లు ఆయన వెల్లడించారు. మిర్చి యార్డు తరపున విదేశాలలోని డీలర్లకు ప్రభుత్వ భరోసాను ఇప్పించి రైతులకు రాబడి పెంచేందుకు కృషి చేస్తామన్నారు.

**బుధవారం నుండి రైతులకు నాణ్యమైన భోజనం అందుబాటులోకి...**

బుధవారం నుండి గుంటూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ లో ఉచితంగా భోజనం అందించే కార్యక్రమాన్ని ప్రారంభించేలా చర్య తీసుకోవాలని మార్కెట్ కమిటీ సెక్రటరీకి తగు ఆదేశాలు ఇవ్వడం జరిగిందని చైర్మన్ కుర్ర అప్పారావు తెలిపారు. ఖచ్చితమైన నిబంధనలతో అతి తక్కువ ధరకు కోడ్ చేసిన కాంట్రాక్టర్కు మాత్రమే టెండర్ ను అప్పజెప్పడం జరుగుతుందన్నారు.

**రైతుల ఆరోగ్యం కోసం అందుబాటులోకి రైతు చికిత్స కేంద్రం..**

సుదూర ప్రాంతాలలో వచ్చే రైతన్నల కోసం ప్రత్యేకంగా గుంటూరు వ్యవసాయ మార్కెట్ కమిటీలో ఉచితంగా వైద్యులు సేవలు అందించేందుకు ప్రభుత్వపరంగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని తమ పాలకవర్గం భావిస్తుందని ఈ మేరకు ఉన్నత అధికారుల దృష్టికి వైద్య చికిత్స కేంద్రం ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కోరడం జరిగిందని చైర్మన్ కుర్ర అప్పారావు తెలిపారు. గతంలో యార్డులో ఏర్పాటు చేసిన బ్యాంకు భవనం ప్రస్తుతం ఖాళీగా ఉందని అదే భవనంలో అప్పుడప్పుడు వైద్య సేవలు అందించే ఏర్పాట్లు జరిగాయని తమ కమిటీ సభ్యులకు అధికారులు వివరించడం జరిగిందన్నారు. పూర్తిస్థాయిలో వైద్యులను నియమించేందుకు అవకాశం కల్పించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో చర్చించడం జరుగుతుందన్నారు. తాను సేవ చేయడానికి మాత్రమే రాజకీయాలలోకి వచ్చానని తన వంతు సేవ సంతృప్తికరంగా చేస్తానని చెప్పారు.

# బడ్జెట్‌లో మైనారిటీలకు అధిక ప్రాధాన్యం

మొదటి పేజీ తరువాయి



నిలిపేస్తే ప్రస్తుత బడ్జెట్ లో రూ.200 కోట్లు కేటాయించారని చెప్పారు. మైనారిటీలకు ఉన్నత విద్య అందించేందుకు అబ్దుల్ కలాం విదేశీ విద్య పథకం ద్వారా రూ.20 కోట్లు కేటాయించారన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో ఈ పథకాన్ని మూలనపడేయడంతో విద్యార్థుల తల్లిదండ్రులు రోడ్డెక్కారని గుర్తు చేశారు. జనవికాస్ యోజన పథకాన్ని గత వైసీపీ నిర్వీర్యం చేస్తే.. కూటమి ప్రభుత్వం రాష్ట్ర గ్రాంట్ కేటాయించి 120 పథకాలను మళ్లీ అమల్లోకి తీసుకొచ్చిందన్నారు. మైనారిటీ హాస్టల్ విద్యార్థుల కోసం నిధులు కేటాయించడం సంతోషకరమన్నారు. గతంలో ఎన్నడూలేని విధంగా కోటి రూపాయలు రివాల్వింగ్ ఫండ్ ఏర్పాటు చేయడం చరిత్రాత్మక నిర్ణయం అన్నారు. ఈ ఫండ్ మరికొంత పెంచాలని విన్నవించారు. ఉర్దూను ద్వితీయ లాంగ్వేజ్ గా గుర్తించడంతోపాటు ఉర్దూ ఘర్ లు, షాదీఖానాలను నిధులు కేటాంచారన్నారు. సెంటర్ ఫర్ డెవపల్ మెంట్ మైనారిటీస్ డెవలప్ మెంట్ కు ప్రాధాన్యమిచ్చారని తెలిపారు. దీంతోపాటు దూదేకుల అభ్యున్నతికి రూ.50 కోట్లు కేటాయించారన్నారు.

# ఆత్మ విశ్వాసంతో ముందుకు సాగాలి

మొదటి పేజీ తరువాయి



నిర్వహించిన అంతర్జాతీయ మహిళా సమ్మిట్ కు ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కెఎల్ ఉమెన్ డెవలెప్ మెంట్ సెల్ అద్వర్యంలో నిర్వహించిన ఈ సదస్సుకు డాక్టర్ కె.రూత్ రమ్య చైర్ పర్సన్ గా వ్యవహరించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సలహాదారు సీతా శర్మ మాట్లాడుతూ మహిళలు ఆత్మ విశ్వాసంతో ముందుకు సాగాలని పిలుపు నిచ్చారు. అన్ని రంగాలలో మహిళలు ముందుంటున్నారనే విషయాన్ని మహిళలందరూ గుర్తుంచుకోవాలన్నారు. విద్యలో ఆటంకాలను అధిగమించడానికి తన జీవితంలో ఎదురయిన అనుభవాలను పంచుకున్నారు. తాను పియోనా నేర్చుకోవడానికి విద్యాను నిర్లక్ష్యం చేయడం వలన ఎదురయిన పరిస్థితులను వివరించారు. ఆ తరువాత తాను విద్య యొక్క ప్రాముఖ్యతను గుర్తించి విద్యాను పూర్తి చేసిన విధానాన్ని తెలియజేశారు. ప్రతీ ఒక్కరూ చదువుకునే సమయంలో ఇతర వ్యాపకాల వైపు ఆకర్షితులు కాకూడదని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు. రమేష్ ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ మమత రాయపాటి మాట్లాడుతూ మహిళలు శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉండడంతో పాటు సామాజికంగా ఉన్నతంగా ఉండాలని తెలిపారు. మహిళ ఆరోగ్యంగా ఉంటేనే కుటుండం ఆరోగ్యంగా ఉంటుందని, కుటుంబం ఆరోగ్యంగా ఉంటే సమాజం కూడా ఆరోగ్యంగా ఉంటుదని పేర్కొన్నారు. ఈ అంతర్జాతీయ మహిళ సమ్మిట్ లో మహిళా సాధికారత, సామాజిక-ఆర్థిక రంగాలలో మహిళా నాయకత్వం, విద్య, వృత్తి అవకాశాలు, సమాన హక్కుల గురించి, మహిళలకు విద్యా సాధికారత-స్థాయిల పై దృష్టి పెట్టడం, వ్యాపార, నైపుణ్య, నాయకత్వ అవకాశాలను పెంపొందించడం, సామాజిక న్యాయం, మహిళా హక్కుల కోసం చర్చలు జరిపారు. రంగ-వివిధ ప్రముఖ మహిళ ప్రశంసలు, అనుభవాల ద్వారా యువతకు ప్రేరణ ఇవ్వడం వంటి పలు అంశాల పాటు సదస్సులో పాల్గొన్న మహిళా ప్రతినిధులు తమ జీవిత ప్రయాణంలో ఎదురయిన సవాళ్లను గురించి పంచుకున్నారు. మహిళలకు నైపుణ్య శిక్షణ, డిజిటల్ ఆర్థిక స్వావలంబన వంటి అంశాలపై ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సమ్మిట్ విద్యార్థినులు స్వయంగా ప్రారంభించదగిన వ్యాపారాలు కోసం నెట్‌వర్క్ అవకాశాల గురించి చర్చించారు. యూనివర్శిటీ రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో రాణించాలన్నదే తమ వర్శిటీ ముఖ్య ఉద్దేశమన్నారు. విద్యార్థినులలో అయినా, మహిళా అధ్యాపకులు అయినా పురుషులతో సమానంగా పోటీ పడాలన్నదే మత వర్శిటీ కార్యదర్శి శ్రీమతి కోనేరు శివకాంచనలత గారి ఉద్దేశమని చెప్పారు. యూనివర్శిటీ ప్రారంభ దశ నుండి అన్ని విభాగాలలో పురుషులతో సమానంగా మహిళా అద్యాపకులకు కూడా సమాన అవకాశాలను కల్పిస్తున్నట్లు తెలిపారు. బాలికలు కూడా బాలుర విద్యార్థులతో పోటీ పడే విదంగా అన్ని రకాల విద్యార్థుల కమిటీలలో బాలికలకు కూడా సమాన అవకాశాలను కల్పిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వర్శిటీ చాన్సలర్ శ్రీ కోనేరు సత్యన్నారాయణ గారు, కార్యదర్శి శ్రీమతి కోనేరు శివకాంచన లత గారు, శ్రీమతి కోనేరు నిఖిల గారు, వైస్ చాన్సులర్ డాక్టర్ జి.పార్ధసారది వర్మ, ప్రో వైస్ చాన్సులర్ డాక్టర్ ఎవిఎస్.ప్రసాద్, డాక్టర్ ఎన్.వెంకట్ రామ్, డాక్టర్ కె.రాజశేఖరరావు, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, విద్యార్ధి సంక్షేమ విభాగం ఇంచార్జి డీన్ డాక్టర్ కెఆర్ఎస్.ప్రసాద్, సలహాదారు డాక్టర్ హబీబుల్లాఖాన్, చైర్ పర్సన్లు డాక్టర్ కె.రూత్ రమ్య, డాక్టర్ కె.సిహెచ్.శ్రీకావ్య, డాక్టర్ గోవర్ధిని, కన్వీనర్లు హరిత, ప్రియ , ఉమెన్ డెవలెప్ మెంట్ సెల్ కో కన్వీనర్ డాక్టర్ కె.సోని, డాక్టర్ ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

# తెనాలిలో అంగన్వాడీల రిలే నిరాహార దీక్షలు

### వేతన పెంపు, సమస్యలు పరిష్కరించాలని డిమాండ్



**తెనాలి, మేజర్ న్యూస్ :** అంగన్వాడీలకు కనీస వేతనం నెలకు రూ. 26 వేలు ఇవ్వాలని ఖాళీ పోస్టులు భర్తీ చేయాలని మినీ సెంటర్ లను మెయిన్ సెంటర్ లు గా మార్చాలని బడ్జెట్ లో అందుకు అనుగుణంగా నిధులు కేటాయించాలని కోరుతూ సోమవారం రిలే నిరాహారదీక్షలు చేపట్టారు. స్థానిక ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయ సమీపంలోని ప్రధాన రహదారులు ఉన్న వినాయక విగ్రహం వద్ద చేపట్టిన రిలే నిరాహార దీక్షలను సీఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బాబుప్రసాద్ ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో విఫలమైందన్నారు. అంగన్వాడీల పట్ల ప్రభుత్వం చిన్నచూపు చూస్తోందన్నారు. కనీసం వారి అవసరాలను గుర్తించకుండా వ్యవస్థను నీరుగారుస్తున్నారని ఆరోపించారు. అంగన్వాడీ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏవీఎన్ కుమారి మాట్లాడుతూ గతంలో తాము సమ్మెచేసిన సమయంలో అంగన్వాడీల కోర్కెలు సమంజసమేనని అధికారంలోకి వచ్చాక పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు. అంగన్వాడీలకు కనీస వేతనం రూ. 26 వేలు ఇవ్వాలని, హెల్పర్ల ప్రమోషన్లకు నిర్దిష్టమైన విధివిధానాలు రూపొందించాలని, సంక్షేమ పథకాల అమలు సక్రమంగా జరగాలని డిమాండ్ చేస్తూ రిలే నిరాహారదీక్షలు చేపట్టినట్టు చెప్పారు. కార్యక్రమంలో సీఐటియు తెనాలి డివిజన్ నాయకులు హుస్సేన్ వలి, తెనాలి ప్రాజెక్ట్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులుగా విజయలక్ష్మి, ఎలిజబెత్ రాణి, శివ పార్వతి, నంద కుమారి, సూర్యకుమారి, ప్రమీల, రాజకుమారి, పుష్ప, రజని, శాంత కుమారి, తదితరులు పాల్గొన్నారు.

# శివాలయం ప్రతిష్ట పెంచే విధంగా పాలన సాగించండి

- ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్
- మర్యాదపూర్వకంగా ఎమ్మెల్యేలు కలిసిన శ్రీ మల్లేశ్వర స్వామి ఆలయ పాలకమండలి



**పెదకాకాని మేజర్ న్యూస్:** దక్షిణ భారత కాశిగా పేరుగాంచి దక్షిణ భారత ప్రముఖశైవక్షేత్రాలలో ఒకటిగా వెలుగొందుతున్న శ్రీ గంగా భ్రమరాంబ సమేత మల్లేశ్వర స్వామి వారి ఆలయ ప్రతిష్ట పెరిగే విధంగా నూతన పాలకమండలి పాలన కొనసాగించాలని పొన్నూరు శాసనసభ్యులు ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ పేర్కొన్నారు ఆదివారం నూతన పాలకమండలి చైర్మన్ ఆధ్వర్యంలో ఆలయ ఉప కమిషనర్ లీలా కుమార్ తో కలిసి పాలకమండలి సభ్యులు ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భముగా పొన్నూరు శాసనసభ్యులు ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ మాట్లాడుతూ పెదకాకాని దేవస్థానము అభివృద్ధికి పాలకమండలి శక్తివంచన లేకుండా కృషిచేయాలన్నారు. రాజధాని అమరావతి అంతర్భాగమైన పెదకాకాని ఆలయాన్నికి మంచి పేరు ప్రతిష్టలు తేవాలని తద్వారా స్వామి వారి అనుగ్రహమును పాలకవర్గ సభ్యులు పొందాలని సూచించారు. దేవస్థానములో జరుగుతున్నటువంటి నిత్య కైంకర్యములు, స్వామి వారి అభిషేకములు ఇతర పూజలలో నిర్విరామముగా నిర్వహించాలని తద్వారా ప్రజలకు సుఖశాంతులు కలగాలని పాడిపంటలు పండాలని అకాక్షించారు. పెదకాకాని మల్లేశ్వరస్వామి దేవస్థానం సమగ్ర అభివృద్ధికి శానససభ్యులు నరేంద్రకుమార్ సహాకారముతో పాలకమండలి సభ్యుల సమిష్టి భాగస్వామ్యంతో కృషి చేస్తానని దేవస్థాన పాలకమండలి ఛైర్మన్ కోసూరు పూర్ణచంద్రరావు తెలిపారు. పెదకాకాని శివయ్య ఆశీస్సులతో ఆలయ అభివృద్ధి పనులు జరిపిస్తామన్నారు. ఆలయ సమ్రగ ఆభివృద్ధి కోసం ప్రత్యేక ప్రణాళికలు తయారు చేయిస్తామని అన్నారు. కాకాని మల్లేశ్వరుడు కల్పించిన ఈ మహాదార్భగానికి జీవితకాలం ఆయన సేవ చేసుకుంటామని తెలిపారు ఈ కార్యక్రమములో ఆలయ ఉపకమీషనరు గోగినేని లీలాకుమార్, , దేవస్థాన పాలకమండలి ఛైర్మన్ కోసూరి పూర్ణచంద్రరావు, సభ్యులు చేబ్రోలు వెంకట భాస్కర పున్నారావు, కంభంపాటి వెంకయ్య,కొమ్మూరి మల్లికార్జున రావు, భైరపనేని ధనలక్ష్మీ , కొండలత , దూపాటి శివ శంకరరావు, వడ్లమూడి సువర్ణలక్ష్మి, వుల్లం రాజేశ్వరి, బండారు మల్లేశ్వరి, వరికూటి వీర సుధాకరరావు, బాణవత్ మంగమ్మ, పాముదుర్తి నాగలక్ష్మి, పేటేటి ధనమహేశ్వర ప్రసాదు -యక్స్ అఫిషియో సభ్యులు, పెదకాకాని తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వలివేటి మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మహాసుదర్శన హోమం



**తెనాలి, మేజర్ న్యూస్ :** స్థానిక బాలాజీ రావు పేట లోనీ కోట బద్రీనాథ్ గుప్తా స్థలం నందు శ్రీ విఖనస శ్రీనివాస ట్రస్ట్ ఆధ్వర్యంలో శ్రీ మహా సుదర్శన హోమం సోమవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. తొలుత స్వామివారికి విశేష తులసి దళార్చనను వైఖానస పండితులు ఆగమోక్తశీగా నిర్వహించారు .ఈ సందర్భంగా ట్రస్టు నిర్వాహకులు ఆర్ వి కిరణ్ కుమార్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో ట్రస్టు ఆధ్వర్యంలో సుందర మనోహరంగా నారాయణ అష్టాక్షరి దివ్య క్షేత్రం నిర్మించనున్నట్లు తెలిపారు. దివ్య క్షేత్రం నిర్మాణానికి భక్తుల నుండి భూ దాన విరాళం సేకరించడం జరుగుతుందని, దాతలు తమకు తోచిన విరాళం అందజేసి సహకరించాలని పేర్కొన్నారు. శ్రీ వెంకటేశ్వర స్వామి గానామృతం అయిదో పర్యాయం ముగింపు సందర్భంగా శ్రీ మహా సుదర్శన హోమం నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. మహా సుదర్శన హోమంలో భాగంగా సోమవారం పూర్ణాహుతి కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించినట్లు తెలిపారు. ట్రస్ట్ చేపట్టిన కార్యక్రమాలకు సహకరిస్తున్న దాతలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమం భాగంగా వైఖానస పండితులు మేడూరి శ్రీనివాస మూర్తి భూదాన విశిష్టతను భక్తులకు వివరించారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు మూర్తి వెంకటేశ్వరరావు, మడుపల్లి చంద్రశేఖర్, జంజం రామారావు, గుడివాడ బాలకృష్ణ,రొంపిచర్ల సురేష్, మాజేటి వెంకటేష్,గోలి సోమశేఖర్, బచ్చు లీలా ప్రసాదరావు, మద్దు హరీష్, గార్లపాటి అశోక్, కోట రవిశంకర్, సం కీర్తన బృందం సభ్యులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ఈనెల 28న పెన్షన్లు పంపిణీ



**పిడుగురాళ్ల మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. అధికారంలోకి వచ్చిన తరువాత ఇచ్చిన హామీ మేరకు ప్రతీ నెలా ఒకటో తేదీనే రూ 4 వేలు పెన్షన్ పంపిణీ చేస్తోంది. గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులతో పంపిణీ కొనసాగిస్తోంది. ప్రతీ నెలా గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు ఈ పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటున్నారు. కొత్త పెన్షన్ల మంజూరు పైనా ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. కాగా.. ఈ నెల పెన్షన్ల పంపిణీ వేళ ప్రభుత్వం కీలక మార్పు చేసింది. ఈ మేరకు సచివాలయాలకు ఆదేశాలు జారీ చేసింది. ప్రభుత్వం మార్చి 1న పెన్షన్ పంపిణీ పైన కీలక నిర్ణయం తీసుకుంది. కొత్త సంవత్సరం ప్రారంభం వేళ పెన్షన్ లబ్దిదారులకు ఒక రోజు ముందుగానే నగదు అందించాలని నిర్ణయించింది. ఈ మేరకు ఆదేశాలు జారీ చేసింది. మార్చి 1, 2026 బదులుగా ఫిబ్రవరి 28నే పింఛన్లు అందనున్నాయి. అన్ని గ్రామ/వార్డు సచివాలయాల సిబ్బందికి డిసెంబర్ 27 నాటికి నగదు అందజేయాలని, ఈ మేరకు అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని ముందుగానే సమాచారం ఇచ్చింది. ఫిబ్రవరి 28 నే పింఛన్ల పంపిణీ పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఒకవేళ, ఏవైనా మిగిలిపోతే, ఆయా పింఛన్లను మార్చి 2న పంపిణీ చేయాలని సూచించింది. ఈ మేరకు ప్రభుత్వం తాజాగా మార్గదర్శకాలు జారీ చేసింది. మార్చి1న ఆదివారం కావటంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత తొలి నెల నుంచే వృద్ధులు, వితంతువులు, కల్లుగీత కార్మికులు, నేత కార్మికులు, ఒంటరి మహిళలు, డప్పు కళాకారుల సామాజిక భద్రతా పెన్షన్ల కింద నెలకు రూ.4000 అందిస్తున్నారు. వికలాంగులు, కుష్టు వ్యాధిగ్రస్తులకు రూ.6000, పూర్తి వికలాంగులకు రూ.10,000, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి నెలకు రూ.10,000 ఆర్థిక సాయం అందిస్తుంది. సచివాలయ సిబ్బంది లబ్దిదారులకు ఇంటివద్దనే పంపిణీ చేస్తున్నారు. ఈ నెల 28వ తేదీ పెన్షన్లు పంపిణీ చేసేందుకు రంగం సిద్ధం అయిది. ఆ రోజున ఎవరికైనా అందక పోతే మార్చి 2న లబ్దిదారులకు అందించనున్నారు.

# బాధితులకు మెరుగైన వైద్య సదుపాయాలు అందించాలి

**తాడేపల్లి మేజర్ న్యూస్ :** రాజమహేంద్రవరంలో కల్తీ పాలు త్రాగి ఇప్పటికే ఐదుగురు మృతి చెందిన సంఘటనపై మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ఆయన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆహార భద్రతపై నిర్లక్ష్యం వల్ల ప్రజల ప్రాణాలు ఏర్పడింది అన్నారు. ఈ సంఘటనకు బాధ్యులైన వారికి కఠినంగా శిక్షించీ భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు పునరావృత కాకుండా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారికి అత్యుత్తమ సేవలు అందించి వారి ఆరోగ్యం పట్ల నిరంతర పర్యవేక్షించాలని తెలిపారు. అవసరమైతే నిపుణుల బృందాలు ఏర్పాటు చేసి మెరుగైన వైద్యం అందించాలని కోరారు.



# శ్రీనివాస్‌కు నివాళులు అర్పించిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు

**పొన్నూరు మేజర్ న్యూస్ :** పొన్నూరు పట్టణం 8 వ వార్డు కు చెందిన ఈవూరి. శ్రీనివాస్ రోడ్డు ప్రమాదం లో మృతి చెందిన విషయం తెలుసుకొని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నన్నపనేని. అంకినీడు చౌదరి వారి పార్థవ దేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మృతికి గల కారణాలను వారి కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యార్థి విభాగ ఎగ్జిక్యూటివ్ మెంబర్ షేక్. నాగూర్ భాష, సోషల్ మీడియా కన్వీనర్ కృష్ణ, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## శనగలు కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన జిల్లా వ్యవసాయాధికారి



**గుంటూరు మేజర్ న్యూస్:** పెదనందిపాడు మండలంలోని పాలపర్రు జి డి సి ఎం ఎస్ నందు గుంటూరు జిల్లా వ్యవసాయ అధికారి ఎం పద్మావతి సోమవారం శనగలు కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు .రైతులందరూ నాణ్యత ప్రమాణాలు కనుగుణంగా తేమశాతం 14 ఉండేటట్లు చూసుకొని రైతు సేవా కేంద్రాల్లో ఈ కేవైసీ చేయించుకుని ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేపించుకోవాలి. షెడ్యూల్ ప్రకారం జిడీసీఎంఎస్ కేంద్రాలలో మార్కెద్వారా కొనుగోలు కేంద్రం వద్ద సెనగలు ప్రభుత్వం నిర్దేశించిన కనీస మద్దతు ధర క్వింటాలు ఐదువేల ఎనిమిది వందల డెబ్భై రూపాయలు మద్దతు దొరకి రైతులు దళారుల చేతిలో మోసపోకుండా ప్రభుత్వం ప్రారంభించిన కొనుగోలు కేంద్రాల్లో శనగలు అమ్ముకో వాలని తెలిపారు కనుక రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో డిఎం మార్కెట్ నర్సింహారెడ్డి గుంటూరు సహాయ వ్యవసాయ సంచాలకు ఎన్ మోహన్ రావు, మండల వ్యవసాయ అధికారి ఐ సుబ్రహ్మణ్యం, రైతులు పాల్గొన్నారు

## ముున్సిపల్ గ్రీవెన్స్ లో మూడు అర్జీలు



**తెనాలి, మేజర్ న్యూస్ :** మున్సిపల్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ లో మూడు పిర్యాదులు వచ్చినట్లు మున్సిపల్ ఇంజనీర్ శ్రీకాంత్ తెలిపారు. నాలుగవ వార్డులో రోడ్డు, కాలువల నిర్మాణం చేపట్టాలని అర్జీ అందించినట్లు చెప్పారు. 14 వ వార్డు మెయిన్ రోడ్డులోని చెట్టును తొలగించాలని, 27 వ వార్డులో కైలాస్ భవన్ రోడ్డు పేరును మార్చాలని అర్జీలు దాఖలు చేసినట్లు తెలిపారు. ఫిర్యాదుల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ విల్సన్ జయకర్, ప్రజారోగ్య శాఖ అధికారి డాక్టర్ మొవ్వ ఏసుబాబు తదితరులు ఉన్నారు.

## వైసిపి ప్రభుత్వ హయాంలో హిందూ దేవాలయాలపై జరిగిన దాడులపై విచారించండి



**గుంటూరు మేజర్ న్యూస్:** వైసిపి ప్రభుత్వ హయాంలో హిందూ దేవాలయాలపై జరిగిన దాడులను, అంతర్వేది రథం తగలబెట్టిన దురదృష్టకర సంఘటనను, అలాగే హిందూ దేవుళ్ళ విగ్రహాల తలలను ధ్వంసం చేసిన ఘటనలపై విచారణ జరిపించాల్సిందిగా జిల్లా కలెక్టర్ కి బిజెపి గుంటూరు జిల్లా అధ్యక్షులు చెరుకూరి తిరుపతిరావు ఆధ్వర్యంలో, జనతా వారధి కార్యక్రమంలో భాగంగా మెమోరాండం ఇచ్చారు. గత వైసిపి ప్రభుత్వ హయాంలో హిందూ మతంపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండించారు. అలాగే జనతా వారధిలో, కొంతమంది వృద్ధాప్య పెన్షన్లు, వితంతు పెన్షన్లు, ఇళ్ల స్థలాల కోసం, రెవిన్యూ సమస్యల మీద రాగా, వారికి అర్జీలను వ్రాసి, జిల్లా కలెక్టర్ కి వివరించారు. త్వరితగతిన పరిష్కరించ మని విన్నవించడం జరిగింది. ఈ కార్యక్రమం లో జిల్లా ప్రధాన కార్యదర్శి దేసు సత్యనారాయణ, జనతా వారధి కో కన్వీనర్ లు, కత్తి మేరీ సరోజినీ, షేక్ సాంబశివరావు, మార్తా నరేంద్ర, జిల్లా సెక్రటరీ దానబోయిన శివయ్య, మండల అధ్యక్షులు, కటారి దత్త ప్రసాదు, లక్ష్మణ్ గౌడ్, మొవ్వ సురేష్, అబ్రహం, తదితర కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# పిడుగురాళ్లలో పోలీసులు కార్డెన్ సెర్చ్ ఆపరేషన్



పిడుగురాళ్ల మేజర్ న్యూస్ : ప్రజల భద్రత, రక్షణను ప్రధాన లక్ష్యంగా తీసుకొని, నేరాలు, అక్రమ రవాణాను అరికట్టేందుకు పిడుగురాళ్ల పట్టణం లెనిన్ నగర్ లో విస్తృతమైన కార్డన్ అండ్ సెర్చ్ నిర్వహణ. గురుజాల డి.ఎస్.పి జగదీష్ ఆదేశాల మేరకు లెనిన్ నగర్ లో పోలీసు అధికారులు, సిబ్బందితో సమన్వయంగా విస్తృత స్థాయిలో కార్డన్ ఽ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో అనుమానాస్పద వ్యక్తులపై తనిఖీలు, వాహనాల పరిశీలన, నేరస్థుల కదలికలపై పర్యవేక్షణ, అక్రమ రవాణా నిరోధక చర్యలు చేపట్టబడినవి.ఈరోజు జరిగిన కార్డన్ ఽ సెర్చ్ ఆపరేషన్లో 80కి పైగా ద్విచక్ర వాహనాలు, మూడు ఆటోలు సీజ్ చేయడం జరిగింది. ఈ తనిఖీల ప్రధాన ఉద్దేశ్యం నేరాలను ముందస్తుగా అరికట్టి, ప్రజల్లో భద్రతా వాతావరణాన్ని బలపరచడం, ప్రతి ప్రాంతంలో పోలీసుల సాన్నిధ్యం స్పష్టంగా కనిపించేలా చర్యలు తీసుకోవడం ద్వారా, అసాంఘిక కార్యకలాపాలను నిరోధించడమే ఈ ఆపరేషన్ యొక్క ముఖ్య లక్ష్యం అని డి.ఎస్.పి జగదీష్ పేర్కొన్నారు. ప్రజలు తమ పరిసరాల్లో అనుమానాస్పదంగా తిరిగే వ్యక్తులు లేదా వాహనాలను గమనిస్తే, వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు పూర్తిగా రహస్యంగా ఉంచబడతాయని భరోసా ఇచ్చారు. అదేవిధంగా, ఏవైనా సమస్యలు తలెత్తినప్పుడు వెంటనే పోలీసుల సహాయాన్ని పొందవచ్చని సూచించారు. అదేవిధంగా ప్రజల్లో రోడ్డు భద్రతపై అవగాహన పెంచే దిశగా హెల్మెట్ అవేర్నెస్, రోడ్ సేఫ్టీ అవేర్నెస్ కార్యక్రమాలు నిర్వహించబడినవి. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి ప్రయాణించాలని, ట్రాఫిక్ నిబంధనలను పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని పి ఎస్ పి జగదీష్ ప్రజలకు సూచించారు. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత, చిన్న నిర్లక్ష్యం కూడా ప్రాణాలకు ప్రమాదంగా మారుతుందని తెలియజేశారు. నియోజకవర్గశీ వ్యాప్తంగా పోలీసు విభాగం సమన్వయం, స్థానిక ప్రజల సహకారంతో ఈ కార్డన్ సెర్చ్ ఆపరేషన్ విజయవంతంగా పూర్తి అయింది. ఇలాంటి కార్యక్రమాలు భవిష్యత్తులో కూడా నిరంతరంగా కొనసాగుతాయని డి.ఎస్.పి జగదీష్ వెల్లడించారు. ప్రజల్లో భద్రతా వాతావరణాన్ని బలపరచడం. ప్రతి ప్రాంతంలో పోలీసుల సాన్నిధ్యం స్పష్టంగా కనిపించేలా చర్యలు తీసుకోవడం ద్వారా, అసాంఘిక కార్యకలాపాలను నిరోధించడమే ఈ ఆపరేషన్ యొక్క ముఖ్య లక్ష్యం అని అధికారులు పేర్కొన్నారు. ప్రజలు తమ పరిసరాల్లో అనుమానాస్పదంగా తిరిగే వ్యక్తులు లేదా వాహనాలను గమనిస్తే, వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సిఐ వెంకటరావు విజ్ఞప్తి చేశారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు పూర్తిగా రహస్యంగా ఉంచబడతాయని భరోసా ఇచ్చారు. అదేవిధంగా, ఏవైనా సమస్యలు తలెత్తినప్పుడు వెంటనే పోలీసుల సహాయాన్ని పొందవచ్చని సూచించారు. అదేవిధంగా ప్రజల్లో రోడ్డు భద్రతపై అవగాహన పెంచే దిశగా హెల్మెట్ అవేర్నెస్, రోడ్ సేఫ్టీ అవేర్నెస్ కార్యక్రమాలు కూడా నిర్వహించబడినవి. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి ప్రయాణించాలని, ట్రాఫిక్ నిబంధనలను పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని పోలీసులు ప్రజలకు సూచించారు. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, చిన్న నిర్లక్ష్యం కూడా ప్రాణాలకు ప్రమాదంగా మారుతుందని తెలియజేశారు. నియోజకవర్గశీ వ్యాప్తంగా పోలీసు విభాగం సమన్వయం, స్థానిక ప్రజల సహకారంతో ఈ కార్డన్ సెర్చ్ ఆపరేషన్ విజయవంతంగా పూర్తి అయింది. ఇలాంటి కార్యక్రమాలు భవిష్యత్తులో కూడా నిరంతరంగా కొనసాగుతాయని డి.ఎస్.పి జగదీష్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పిడుగురాళ్ల సిఐ వెంకట్రావు, దాచేపల్లి సిఐ భాస్కర్ రావు, పిడుగురాళ్ల ఎస్ఐ యమ్ మోహన్, దాచేపల్లి ఎస్ఐ షేక్ కాసిం పీరా, ఏఎస్ఐ శ్రీనివాసరావు, రైటర్ హనుమంతరావు, హెడ్ కానిస్టేబుళ్ళు, కానిస్టేబుళ్లు, హోంగార్డులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభం

### -పరీక్షా కేంద్రం గా ప్రభుత్వ జూనియర్ కళాశాల



పరీక్షా కేంద్రం లోకి వెళ్తున్న విద్యార్థులు

**దాచేపల్లి, మేజర్ న్యూస్ :** ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు రాష్ట్ర వ్యాప్తంగా సోమవారం నుండి ప్రారంభం అయ్యాయి.దీనిలో భాగంగా పల్నాడు జిల్లా దాచేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల కేంద్రం గా మొదటి సంవత్సరం తెలుగు, సంస్కృతం పరీక్ష కు 520 మంది విద్యార్థులకు గాను పూర్తి స్థాయి లో విధ్యార్ధులు హజరైనట్లు తెలిసింది.గంట ముందే విద్యార్థులందరూ పరీక్ష కేంద్రం వద్దకు చేరుకోవాలనే నిబంధన తో విద్యార్థులంతా ఉదయం 9 గంటలకు పరీక్ష ప్రారంభం కానుండగా 8 గంటలకే పరీక్షా కేంద్రం వద్దకు చేరుకోవటం కనిపించింది.అధేవిదంగా ఒక్క నిమిషం ఆలస్యం నిబంధన ను దృష్టిలో ఉంచుకుని విద్యార్థులంతా 9 గంటలకు 10 నిమిషాల ముందే తమకు కేటాయించిన పరీక్షా హాల్ లోకి వెళ్ళటం కనిపించింది.దాచేపల్లి మండలం లోని మూడు ప్రభుత్వ, రెండు ప్రైవేటు జూనియర్ కళాశాలల విద్యార్థులు ఇక్కడ పరీక్షలు రాస్తుండగా మొదటి పరీక్ష కావటంతో విద్యార్థులతో పాటు తల్లిదండ్రులు పరీక్ష కేంద్రం వద్దకు వచ్చి తమ పిల్లలకు తగు జాగ్రత్తలు చెప్పటం కనిపించింది.పరీక్షల సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంతం లో 144 సెక్షన్ విధించడంతో పాటు కానిస్టేబుల్ ను పరీక్ష కేంద్రం వద్ద పహారా నిర్వహించారు.ఆధేవిదంగా ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఎ ఎన్ ఎం, ఆశా కార్యకర్తలు పరీక్ష కేంద్రం వద్ద ప్రత్యేక క్యాంపు నిర్వహించారు.ఈసారి ప్రభుత్వం ప్రత్యేకంగా ఇన్విజిలేటర్లుగా జిల్లా పరిషత్ హైస్కూళ్ళ నుండి పిఇటీ టీచర్ల ను నియమించడం జరిగింది.పరీక్ష నిర్వహణ కొరకు పూర్తి స్థాయి లో ఏర్పాట్లు చేసినట్లు పరీక్ష కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ తెలిపారు.మంగళవారం నుండి ద్వితీయ సంవత్సరం ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభమవుతాయి.

# రహదారుల అభివృద్ధికి రూ. 25.70 కోట్లు మంజూరు - మంత్రి నాదెండ్ల

**కొల్లిపర, మేజర్ న్యూస్ :** తెనాలి నియోజకవర్గ అభివృద్ధి దిశగా రాష్ట్ర ప్రభుత్వం మరో కీలక ముందడుగు వేసింది. ఆర్ అండ్ బీ శాఖ ఆధ్వర్యంలో 10 రహదారి అభివృద్ధి పనులకు పరిపాలనా అనుమతులు మంజూరయ్యాయి. మొత్తం 34.27 కిలోమీటర్ల మేర రహదారుల అభివృద్ధికి రూ. 25.70 కోట్ల నిధులు కేటాయించబడినట్లు రాష్ట్ర ఆహార, పౌరసరఫరాలు వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. సోమవారం కొల్లిపరలో ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ తెనాలి ఆటోనగర్-- నందివెలుగు , ఐతానగర్ --నేలపాడు, బుర్రిపాలెం-- చివలూరు, పినపాడు--అంగలకుదురు--దండమూడి రహదారులతో పాటు, కొల్లిపర మండలంలోని అత్తోట, ఈమని, నేలపాడు, సిరిపురం, చివలూరు, గుదిబండివారిపాలెం ప్రాంతాల్లో కీలక రహదారి అభివృద్ధి పనులు చేపట్టబడనున్నాయి. ఈ పనుల ద్వారా గ్రామీణ ప్రాంతాలకు మెరుగైన రవాణా సదుపాయాలు లభించి రైతులు, విద్యార్థులు, ఉద్యోగులకు ప్రయోజనం చేకూరనుందన్నారు. కొల్లిపర మండలం అత్తోట గ్రామ పరిధిలో గుంటూరు--హనుమాన్పాలెం రహదారిపై రూ.3.30 కోట్ల నిధులతో చేపట్టనున్న రహదారి అభివృద్ధి పనులకు మనోహర్ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు. మంత్రి మాట్లాడుతూ, నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా రహదారులు, మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా పారదర్శకంగా పనులు చేపట్టి, వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. తెనాలి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడమే తమ లక్ష్యమని మంత్రి మనోహర్ స్పష్టం చేశారు.



## ఏబీసి సెంటర్ అందుబాటులోకి వచ్చే లోపు వీలైనన్ని కుక్కలకు ఏఆర్వీ చేయండి

### – నగర కమిషనర్ కె.మయూర్ అశోక్



**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్:** గుంటూరు నగరంలో వీధి కుక్కలకు యాంటీ ర్యాబీస్ వ్యాక్సినేషన్ (ఏఆర్వీ) డ్రైవ్ చేపట్టామని, ఏబీసి సెంటర్ అందుబాటులోకి వచ్చే లోపు వీలైనన్ని కుక్కలకు చేయడానికి యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకుంటున్నామని నగర కమిషనర్ కె.మయూర్ అశోక్ తెలిపారు. కమిషనర్ ఆదేశాల మేరకు జిఎంసి వెటర్నరీ సర్జన్ డాక్టర్ నాగేశ్వరరావు నేతృత్వంలో నల్లచెరువు వంటి సమస్యాత్మక ప్రాంతాల్లో 18 వీధి కుక్కలను పట్టుకొని ఏఆర్వీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, నగరంలో వార్డ్ ల వారీగా వీధి కుక్కల సమస్యలపై పలు ఫిర్యాదులు అందుతున్నాయని, త్వరలో ఏబీసి సెంటర్ కూడా అందుబాటులోకి రానున్నందున, ప్రస్తుతం కుక్కలకు ఏఆర్వీ చేయిస్తున్నామన్నారు. అగ్రెసివ్ గా ఉన్న వాటిని పట్టుకొని, విఏఎస్ బృందం అబ్జర్వేషన్ చేస్తున్నారన్నారు. ఫిర్యాదులు అందిన ప్రాంతాల వారీగా జిఎంసి సిబ్బంది ప్రత్యేక వాహనంలో ఏఆర్వీకి తరలిస్తున్నామన్నారు. ఏఆర్వీ అనంతరం ఎక్కడ పట్టుకున్నామో అక్కడే వదులుతున్నామని తెలిపారు. నగర ప్రజలు కూడా ఎక్కడైనా వీధి కుక్కలు అగ్రెసివ్ గా ఉండడం గమనిస్తే జిఎంసి కాల్ సెంటర్ 08632345103 కి తెలియచేయాలని కోరారు.

## ప్రజల సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి వస్తే సత్వరమే పరిష్కారం

### - నగర కమిషనర్ కె.మయూర్ అశోక్




**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** గుంటూరు నగరపాలక సంస్థలో ప్రతి సోమవారం జరిగే పిజిఆర్ఎస్, కాల్ సెంటర్ కి అందే ఫిర్యాదులను కేటగిరిలుగా వేరు చేసి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని, ఆయా అర్జీలను విభాగాదిపతే నేరుగా పరిశీలించాలని నగర కమిషనర్ కె.మయూర్ అశోక్ స్పష్టం చేశారు. సోమవారం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో కౌన్సిల్ హాల్లో జరిగిన పిజిఆర్ఎస్ ద్వారా ప్రజల నుండి అర్జీలను తీసుకున్నారు. పిజిఆర్ఎస్ లో నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ప్రజలు తమ సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తెస్తే త్వరగా పరిష్కారమవుతాయనే ఆశతో వస్తారని, అందుకు తగిన విధంగా పరిష్కారానికి అధికారులు ప్రత్యేక చొరవ చూపాలన్నారు. స్తానిక సమస్యలను వేగంగా పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలన్నారు. కమిషనర్ మాట్లాడుతూ పిజిఆర్ఎస్, ఇతర వేదికల ద్వారా ప్రజలు ఇస్తున్న అర్జీల పరిష్కారంకు సంబంధిత అధికారి భాధ్యత తీసుకోవాలన్నారు. ప్రతి అర్జీకి శాశ్వత పరిష్కారం చూపాలని, చేయలేకుంటే తగు వివరాలతో ఫిర్యాదికి ఎండార్స్మెంట్ ఇవ్వాలన్నారు. నిర్దేశిత గడువు మేరకు పరిష్కారం చేయాలని, జీరో బియాండ్ ఎస్ఎల్ఏ నిర్వహించాలన్నారు. సోమవారం జరిగే కార్యక్రమానికి గత వారం అందిన ఫిర్యాదులు పరిష్కార నివేదికతో అధికారులు హాజరుకావాలన్నారు. ప్రతి విభాగంలో పిజిఆర్ఎస్, గ్రీవెన్స్ అర్జీల పరిష్కారంపై ప్రత్యేకంగా సిబ్బందిని కేటాయించాలన్నారు. అర్జీల పరిష్కారంపై విభాగాధిపతులు క్షేత్ర స్థాయిలో పరిశీలించి పరిష్కారానికి కృషి చేయాలన్నారు. పిజిఆర్ఎస్ ద్వారా 56 అర్జీలు అందాయని, వాటిలో పట్టణ ప్రణాళిక విభాగం 20, ఇంజినీరింగ్ విభాగం 18, రెవెన్యూ విభాగం 13, ప్రజారోగ్య విభాగం 4, ఉపా సెల్ విభాగానికి సంబందించి 1 ఫిర్యాదు అందాయన్నారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, డిప్యూటీ కమిషనర్లు సిహెచ్.శ్రీనివాస్, జి.సాంబశివరావు, సిటి ప్లానర్ రాంబాబు, ఎస్ఈ వెంకటేశ్వరరావు, ఎంహెచ్ఓ డాక్టర్ లక్ష్మీ నారాయణ, మేనేజర్ బాలాజీ బాష పాల్గొన్నారు.

## ప్రాంగణ ఎంపికలో ఆర్.వి.ఆర్ – జె.సి. విద్యార్థులకు ప్రతిభ



**గుంటూరు రూరల్, మేజర్ న్యూస్:** ఇటీవల తమ కళాశాలలో ప్రముఖ అంతర్జాతీయ సంస్థ యూవరల్డ్ నిర్వహించిన ప్రాంగణ నియామకాల్లో 7 మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికయ్యారని కళాశాల అధ్యక్షులు డా. రాయపాటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు జాగర్లమూడి మురళీమోహన్, డా. జగదీష్ కె. మద్దినేని తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు రూ.5.5 లక్షల ప్యాకేజీతో నియామకం కల్పించడంతో పాటు, ఇంటర్న్షిప్ కాలంలో నెలకు రూ.25,000 స్టైపెండ్ అందించనున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఉద్యోగాలు సాధించిన విద్యార్థులను సోమవారం నాడు కళాశాల సిబ్బంది అభినందించారు. అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా సాంకేతిక విద్యను అందించడంతో పాటు పరిశ్రమల అవసరాలకు అనుసంధానంగా నిపుణుల ద్వారా నిర్వహిస్తున్న ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు తమ కళాశాల విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలను మరింత సులభతరం చేస్తున్నాయని కళాశాల సెక్రటరీ ట కరెస్పాండెంట్ రాయపాటి గోపాల కృష్ణ, ట్రెజరర్ డా. కొండబోలు కృష్ణ ప్రసాద్ పేర్కొన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. కొల్లా శ్రీనివాస్ మాట్లాడుతూ, యూవరల్డ్ ప్రాంగణ నియామకాల్లో ఏ.ఐ ట ఎమ్.ఎల్ విభాగం నుండి ఒకరు, సి.ఎస్.ఈ విభాగం నుండి ఆరుగురు విద్యార్థులు ఎంపికై మొత్తం 7 మంది ఉద్యోగాలను సాధించడం కళాశాలకు గర్వకారణమని అన్నారు. ఈ సందర్భంగా కళాశాల అకడమిక్ ట ఆర్‌డడి డైరెక్టర్ డా. కె. రవీంద్ర, డైరెక్టర్ ఫైనాన్స్ ట అడ్మినిస్ట్రేషన్ డా. ఎన్.వి. శ్రీనివాసరావు, ట్రైనింగ్ ట ప్లేస్‌మెంట్ అధికారులు సి.హెచ్. శ్రీనివాసరావు, డా.కె. సురేష్ బాబు, వివిధ శాఖల విభాగాధిపతులు, ప్లేస్‌మెంట్ ఇన్‌చార్జ్‌లు విద్యార్థులను అభినందించారు.

## పేద విద్యార్థులకు ఉచిత విద్య

**మాచవరం, మేజర్ న్యూస్ :** మాచవరం మండలములోని ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలల్లో పైసా ఖర్చు లేకుండా, ఉచిత విద్య అభ్యసించే అవకాశాన్ని నిరుపేద విద్యార్థులకు ప్రభుత్వం కల్పిస్తోంది అని ఎంఈఓ 1 ఏ శ్రీనివాస్ రెడ్డి, ఎంఈఓ 2 డి శ్రీధర్ లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యాహక్కు చట్టం 2009 అనుసరించి ప్రైవేటు విద్యాసంస్థల్లో ఒకటవ తరగతిలో 25 శాతం సీట్లు పేదలకు కేటాయిస్తున్నారు. 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించి ప్రవేశాల నోటిఫికేషన్ విడుదలైంది. లాటరీ ద్వారా విద్యార్థులను ఎంపిక చేయడం జరుగుతుంది.

అనాధలు,హెచ్ఐవి బాధిత చిన్నారులకు 5,ఎస్సీలకు 10, ఎస్టీలకు 4, బిసి మైనారిటీ ఇతరులకు 6 శాతం సీట్లు కేటాయిస్తారు.సి వి ఎస్ సి ప్రవేశాలకు 2020 ఏప్రిల్ 2 నుంచి 2021మార్చి 31వ తేదీ లోపు జన్మించి ఉండాలి. స్టేట్ సిలబస్ పాఠశాలల్లో ప్రవేశాలకు 2020 జూన్ 2 నుంచి 2021మే 31వ తేదీ మధ్య జన్మించిన వారు అర్హులు. చిరునామా ధృవీకరణకు ఆధార్, ఓటర్ ఐడి, రేషన్ కార్డు, ఉపాధి హామీ జాబు కార్డు, డ్రైవింగ్ లైసెన్సుల్లో ఏదో ఒకటి సమర్పించవచ్చు. వయస్సు ధ్రువీకరణకు జనన ధ్రువీకరణ పత్రం తప్పనిసరి. వారి నివాస ప్రాంతం నుండి 5 కిలోమీటర్ దూరం లోపు/ వారి ఇంటిలోని ఇతర పిల్లలు చదువు తున్న పాఠశాలలను ఎంపిక చేసుకోవచ్చు. గ్రామ వార్డు సచివాలయాలు, విద్యా వనరుల కేంద్రం, నెట్ సెంటర్ల నుంచి ప్రభుత్వ పోర్టల్ ద్వారా దరఖాస్తు చేయవచ్చు. ఆన్లైన్ పోర్టల్లో ఈ నెల 20 నుంచి మార్చి 10వ తేదీ వరకు విద్యార్థుల నమోదు ప్రక్రియ చేయవచ్చు. అర్హత నిర్ధారణ మార్చి 17న జరుగుతుంది.మొదటి విడత లాటరీ మార్చి 25, రెండో విడత లాటరీ ఏప్రిల్ 12న నిర్వహిస్తారు. ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలల్లో ఒకటో తరగతిలో ఉచిత ప్రవేశానికి అర్హులు దరఖాస్తు చేసుకోవాలని ఎంఈఓ లు తెలిపారు.



## పోలీస్ గ్రీవెన్స్ లో 215 ఫిర్యాదులు



**గుంటూరు జిల్లా క్రైమ్, మేజర్ న్యూస్:** గుంటూరు జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో సోమవారం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశాల మేరకు "ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించబడింది. మొత్తం 215 ఫిర్యాదులు స్వీకరించినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజలు తమ ఫిర్యాదులు, సమస్యలను నేరుగా పోలీస్ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లే అవకాశం కల్పించబడింది. హాజరైన ప్రజల సమస్యలను అధికారులు శ్రద్ధగా విని, సంబంధిత అధికారులకు తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు. ప్రజల నుండి అందిన ప్రతి ఫిర్యాదును సమగ్రంగా పరిశీలించి, చట్టపరమైన గడువులోగా పరిష్కరించాలని సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఒకసారి వచ్చిన ఫిర్యాదును పూర్తిగా విచారించి, సమస్యకు శాశ్వత పరిష్కారం చూపి, ఫిర్యాదుదారు తిరిగి పోలీస్ స్టేషన్‌కు రావాల్సిన అవసరం లేకుండా చూడాలని సూచించారు.



కార్యక్రమంలో కుటుంబ వివాదాలు, ఆస్తి సంబంధిత తగాదాలు, భూ వివాదాలు, రుణ--ఆర్థిక సమస్యలు, మోసపూరిత కేసులు, సామాజిక అసౌకర్యాలు, వ్యక్తిగత వివాదాలు వంటి పలు అంశాలకు సంబంధించిన ఫిర్యాదులు స్వీకరించబడినవి. వాటిపై తక్షణ విచారణ చేపట్టి నివేదిక సమర్పించాలని ఆదేశాలు జారీ చేయబడినవి. కార్యక్రమంలో ఈస్ట్ డిఎస్పీ అబ్దుల్ అజీజ్, ట్రాఫిక్ డిఎస్పీ బెల్లం శ్రీనివాస్, సీసీఎస్ డిఎస్పీ మధుసూదన్ రావు, పీజీఆర్ఎస్ సీఐ బిలాలుద్దిన్, ఎస్సై ప్రమీలా ఇతర సీఐలు, ఎస్ఐలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## కంది పంట విక్రయాలకు సీఎం యాప్‌లో నమోదు తప్పనిసరి



**దుర్గి మేజర్ న్యూస్:** దుర్గి మండలంలో కంది పంటను ప్రభుత్వానికి అమ్మదలిచిన రైతులు సోమవారం నుండి తమ సమీప రైతు సేవా కేంద్రంలో సంప్రదించి నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారి వై. అమీర్ రెడ్డి తెలిపారు. ప్రభుత్వం నిర్ణయించిన విధానాల ప్రకారం రైతులు సీఎం యాప్‌లో తమ ఆధార్ కార్డు నెంబర్ ద్వారా నమోదు చేసుకోవడం తప్పనిసరి అని ఆయన స్పష్టం చేశారు. నమోదు చేసిన రైతుల నుంచే కంది పంటను ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా స్వీకరించనున్నట్లు తెలిపారు. రైతులు ఆలస్యం చేయకుండా అవసరమైన పత్రాలతో రైతు సేవా కేంద్రాలను సంప్రదించి నమోదు పూర్తి చేసుకోవాలని, ఏవైనా సందేహాలు ఉంటే మండల వ్యవసాయ శాఖ కార్యాలయాన్ని సంప్రదించాలని ఆయన సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న మద్దతు ధర ప్రయోజనాలను పొందేందుకు ప్రతి రైతు తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని అధికారులు కోరుతున్నారు.

## నిత్య అన్నదాన పథకానికి రూ.1,00,000/- విరాళం



**పెదకాకాని మేజర్ న్యూస్ :** పెదకాకాని శ్రీ మల్లేశ్వర స్వామి వారి దేవస్థాన నిత్య అన్నదాన పథకమునకు బాపట్ల జిల్లా, భట్టిప్రోలు మండలం, సూరేపల్లి గ్రామ వాస్తవ్యులు రావు భాస్కర్ రావు సోమవారం రూ. 1,00,000/- లు విరాళం అందించినట్లు ఆలయ ఉప కమిషనర్ గోగినేని లీలా కుమార్ తెలిపారు. ఆలయ అభివృద్ధికి, నిత్య అన్నదాన పథకమునకు భక్తులు విరివిగా విరాళము సమర్పించి ఆలయ అభివృద్ధికి సహకరించవలసిందిగా చైర్మన్ మరియు ఉప కమిషనర్ భక్తులకు విజ్ఞప్తి చేసినారు. దాతలకు ప్రత్యేక దర్శనం,వేద ఆశీర్వచనం చేయించి శ్రీ స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి చిత్రపటం అందజేశారు.

## గోనెపల్లి వెంకటేష్ నివాళులర్పించిన అంబటి మురళీకృష్ణ



**పొన్నూరు మేజర్ న్యూస్:** పొన్నూరు మండలం మామిళ్ళ పల్లి గ్రామ నికి చెందిన విద్యార్థి విభాగానికి చెందిన గోనెపల్లి వెంకటేష్ అనారోగ్యం కారణంగా పరమపదించిన విషయం తెలుసు కొన్న పొన్నూరు నియోజకవర్గ వైయస్సార్సీపి సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ అతని పార్థివ దేహాని సందర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబానికి వైఎస్ఆర్సిపి పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఛైర్పర్సన్ డా॥ రూత్ రాణి పట్టణ సీనియర్ నాయకులు షేక్ నాజర్ మండల అధ్యక్షులు చింతలపూడి మురళీకృష్ణ, మాజీ మండల అధ్యక్షులు రుద్రపాటి ఆదిశేషులు, పట్టణ బిసి సెల్ అధ్యక్షులు పలగాని రమేష్ మండల మైనారిటీ అధ్యక్షలు మౌలాలి అక్కి రెడ్డి సోషల్ మీడియా అధ్యక్షులు గౌస్ బాషా కాపు యువ నాయకులు నాగరాజు పలు విభాగాలకు చెందిన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజా అర్జీల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి పెట్టి పనిచేయాలి



**నరసరావుపేట రూరల్ మేజర్ న్యూస్ :** సోమవారం నిర్వహిం చిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమం లో భాగంగా జిల్లా లోని ఆయా మండలా ల నుంచి వివిధ రకాల సమస్యలతో వచ్చిన అర్జీదారుల నుండి జిల్లా కలెక్టర్ అర్జీలను స్వీకరించారు. జిల్లా కలెక్టర్ తో పాటు అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి ఆయాశాఖల జిల్లా అధికారు లు, తదితరులు పాల్గొన్నారు. ప్రజల నుంచి 151అర్జీలను జిల్లా కలెక్టర్ స్వీకరించడం జరిగిం ది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీల పరిష్కా రానికి ప్రత్యేక దృష్టి పెట్టి పని చేయాలని ఆయా శాఖల జిల్లా అధికారు లను ఆదేశించారు. అర్జీలను నాణ్యతగా పరిష్కరించాలన్నారు. జిల్లా అధికారులు అర్జీలను సకాలంలో పరిష్కరించాలని, ఆయా శాఖల పరిధిలో పిజిఆర్ఎస్ గ్రీవెన్స్ పై ఆడిట్ నిర్వహించా లన్నారు. అర్జీదారులతో మాట్లాడాలని, పెండింగ్ ఆడిట్ పూర్తి చేయాలన్నారు. జిల్లా అధికారులు వారి పరిధిలో ఎలాంటి పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు అర్జీలను పరిష్కరిం చేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.

**– జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా**

## పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా



**నరసరావుపేట మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లాలో ప్రారంభమైన ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణను కలెక్టర్ కృతిక శుక్లా స్వయంగా పర్యవేక్షించారు. నరసరావుపేట లోని కాసు రాఘవమ్మ బ్రహ్మానందరెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాల పరీక్షా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. పరీక్షా గదులను పరిశీలించారు. పరీక్షలు ఎటువంటి లోపాలు లేకుండా పకడ్బందీగా నిర్వహించా లని, విద్యార్థులకు తాగునీరు వంటి కనీస వసతుల్లో ఇబ్బంది కలగకూడదని అధికారు లను ఆదేశించారు.

## ఏఐ వల్ల సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలకు ముప్పు

**- ప్రభుత్వం తక్షణమే స్పందించాలి**
**- అసెంబ్లీ సమావేశాల్లో మాట్లాడిన ఎమ్మెల్యే డా॥ చదలవాడ**



**నరసరావుపేట మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా నరసరా వుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదరవాడ అరవింద బాబు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) వల్ల సమాజంలో ఏర్పడుతున్న నిరుద్యోగ సమస్యపై గళమెత్తారు. సాంకేతిక పరిజ్ఞానం పెరుగుతున్న కొద్దీ మానవ వనరుల వినియోగం తగ్గి, లక్షలాది కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి వస్తోందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. సభలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం మనం సైంటిఫిక్‌గా ఎంత ముందుకు వెళ్తున్నామో, అంతే స్థాయిలో ఉద్యోగాల కోతను కూడా చూస్తున్నాం. గతంలో 100 మంది అవసర మైన చోట, ఇప్పుడు ఏఐ, క్వాంటం వ్యాలీ వంటి సాంకేతికతల వల్ల కేవలం 10 మందే సరిపో తున్నారు. దీనివల్ల మిగిలిన 90 శాతం మంది సాఫ్ట్‌వేర్ నిపుణులు తమ ఉపాధిని కోల్పోతున్నా రు. వర్క్ ఫ్రమ్ హోమ్ అని చెప్పి గ్రామాలకు వచ్చిన యువత, కొద్ది కాలానికే ఉద్యోగాలు పోయి మాన సిక వేదనకు గురవుతున్నారని పేర్కొన్నారు. ఈ ప్రభావం కేవలం సాఫ్ట్‌వేర్ రంగంతోనే ఆగదని, భవిష్యత్తులో డాక్టర్లు, లాయర్లు వంటి ఇతర వృత్తి నిపుణులపై కూడా దీని ప్రభావం పడే అవకాశం ఉందని ఆయన హెచ్చరిం చారు. ఇది ఒక సామా జిక బాధ్యతగా గుర్తించాలని, ఉద్యోగాలు కోల్పోయిన యువ తకు, వారి కుటుంబాలకు అటు రాష్ట్ర ప్రభుత్వం, ఇటు కేంద్ర ప్రభుత్వం అండగా నిలవాలని ఆయన డిమాండ్ చేశారు. సాంకేతిక మార్పుల వల్ల ఉపాధి కోల్పోతున్న వారికి ప్రత్యామ్నాయ మార్గాలు చూపాల్సిన అవసరం ఉందని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

## ప్రజా ఫిర్యాదులను పరిష్కరించే దిశగా పని చేయాలి జిల్లా అదనపు ఎస్పీ సంతోష్




**నరసరావుపేట మేజర్ న్యూస్ :** సోమవారం నరసరావుపేట స్థానిక జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన పీజీఆర్ఎస్ కార్యక్రమంలో పల్నాడు జిల్లా ఎస్పీ బి.కృష్ణా రావు ఆదేశాల మేరకు ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించిన అదనపు ఎస్పీ (పరిపాలన) జెవీ.సంతోష్, అదనపు ఎస్పీ (క్రైమ్) ఎం.లక్ష్మీపతి పీజీఆర్ఎస్ లో ఆర్థిక సమస్యలు, కుటుంబ సమస్యలు, పలు మోసాలకు సంబంధించిన సమస్యలు, బెదిరింపులు, ఆక్రమణ లు వంటి పలు అంశాలకు సంబంధిం చిన 117 ప్రజల ఫిర్యాదు లు అందాయి. వాటిని క్షుణ్ణంగా పరిశీలించి, వాటిని పరిష్కరించే పోలీస్ అధికారులకు వాటిని రిఫర్ చేయడం జరిగింది. పీజీఆర్ఎస్ లో వచ్చిన మహిళలు, వృద్ధులకు సంబంధించిన ఫిర్యాదుల పరిష్కారం పట్ల ప్రత్యేక దృష్టి సారించి, క్షేత్రస్థాయిలో విచారణ వేగవంతం చేసి, చట్ట ప్రకారం వారికి న్యాయం చేయాలని జిల్లా ఎస్పీ పోలీస్ అధికారులకు తెలిపారు. నకరికల్లు మండలం గుండ్లపల్లి గ్రామానికి చెందిన ఫిర్యాది కి దాసరి నరేష్ అను అతను పరిచయం అయినట్లు, అతను హోటల్ మేనేజ్మెంట్ జాబ్ ఇప్పిస్తాను అని చెన్నైకు చెందిన అరుణ్ అనే వ్యక్తికి ఆన్లైన్ ట్రాన్సాక్షన్ ద్వారా రూ.6,30,000/- కొట్టించినట్లు, జాబ్ ఇప్పించకపోగా డబ్బులు అడిగినప్పటి నుండి వాయిదాలు వేస్తూ వస్తున్నట్లు, దాసరి నరేష్ అను అతనికి ఫోన్ చేయగా మా బాబాయి మినిస్టర్ నేను సీఎం మీటింగ్ లో ఉన్నాను అని సాకులు చెబుతూ ఫోన్ నెంబర్ బ్లాక్ చేసినట్లు, అరుణ్ అనే వ్యక్తి వారం ఆగిస్తాను పది రోజులు ఆగిస్తాను అంటూ ఉండగా గట్టిగా అడిగేటప్పటికిని నేను డబ్బులు ఇవ్వను నీకు చేతనైనా ది చేసుకోమని బెదిరిస్తు న్నందుకు గాను తనకు న్యాయం చేయవలసిందిగా బాధితుడు అదనపు ఎస్పీ ని కలిసి అర్జీ ఇవ్వటం జరిగింది. అదనపు ఎస్పీ సానుకూ లంగా స్పందించి తగిన న్యాయం చేస్తామని చెప్పారు. పిజిఆర్ఎస్ లో తమ సమస్యలపై అర్జీలు ఇవ్వడానికి వచ్చిన ప్రజలకు వాటిని రాసిపెట్టడం లో సిబ్బంది సహాయ సహకారాలు అందించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి (అడ్మిన్) జెవీ. సంతోష్, అదనపు ఎస్పీ (క్రైమ్) ఎం.లక్ష్మీపతి సీఐ కేవీ. సుభాషిణి పాల్గొన్నారు.

## ఒకేషనల్ ఎక్స్పోజర్ విజిట్ విజ్ఞానం, నైపుణ్యం వినోదం







**పెదకూరపాడు మేజర్ న్యూస్ :** విద్యార్థులను పుస్తకాల జ్ఞానం నుండి ఆచరణాత్మక నైపుణ్యాల వైపు మళ్లించడానికి చేసే ప్రయత్నంలో భాగంగా ప్రభుత్వం పీఎం శ్రీ పాఠశాలలో ఒకేషనల్ ఎక్స్పోజర్ విజిట్ ను 6,7,8 తరగతుల విద్యార్థులకు ఏర్పాటు చేశారు.దీనిలో భాగంగా పల్నాడు జిల్లా పెదకూరపాడు మండలం 75త్యాళ్లూరు పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు గుంటూరులో 30 సంవత్సరాల తర్వాత ఏర్పాటు చేసిన "మెడ్ ఫ్యూసిన్ – మెగా మెడికల్ ఎగ్జిబిషన్", లాం లోని ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వ విద్యాలయంను, రీసెర్చ్ విభాగమును సందర్శించడం ద్వారా అనేక విషయాలను అవగాహన చేసుకున్నారు.ఈ విజిట్ లో విద్యార్థులు విజ్ఞానం, నైపుణ్యంతో పాటు వినోదాన్ని పొందారు. ఇది పరిశ్రమల పనితీరు, ఆధునిక నైపుణ్యాలు, వృత్తిపరమైన వాతావరణం, ఉపాధి అవకాశాలను నేరుగా చూసి అర్థం చేసుకోవడానికి సహాయపడుతుందని ప్రధానోపాధ్యాయులు ఎ.శ్రీనివాస రెడ్డి అన్నారు. పరిశ్రమలు లేదా కార్యాలయాలు నిజంగా ఎలా పనిచేస్తాయో కళ్లారా చూడటం, ప్రస్తుతం మార్కెట్లో ఏ నైపుణ్యాలకు డిమాండ్ ఉందో, ఏయే ఉద్యోగాలకు ఎలాంటి శిక్షణ అవసరమో తెలుసు కోవడం, తగిన కెరీర్ మార్గాన్ని ఎంచుకోవడం, పని సంస్కృతిని అర్థం చేసుకోవడం, సైద్ధాంతిక చదువుకు ఆచరణాత్మక అనుభవాన్ని జతచేసి, ఉద్యోగం పొందే అవకాశాలను పెంచుకోవడం లాంటి అంశాలను తెలుసుకుంటారని ఒకేషనల్ ఇన్స్ట్రక్టర్స్ ఖనీదా, సునీత, సౌజన్యలు అన్నారు. ఈ కార్యక్రమంలో గైడ్ టీచర్, ఒకేషనల్ ఇన్స్ట్రక్టర్స్ ఇతర ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వ్యర్థాలు ఇవ్వండి... సరుకులు తీసుకెళ్లండి

**- ఎంపీపీ కళ్ళం వీర భాస్కర రెడ్డి**
**- స్వచ్ఛ రథాన్ని ప్రారంభించిన ఎంపీపీ కళ్ళం నాయకులు దరువూరి, బత్తుల**



**ముప్పాళ్ల మేజర్ న్యూస్ :** వారానికి ఒక రోజు స్వచ్ఛ రథం గ్రామాలకు చేరుకుని గృహాలలోని చెత్త సేకరణ చేపడుతుందని, వ్యర్థాలను ఇచ్చి కుటుంబానికి అవసరమైన నిత్యావసరాలను తీసుకోవచ్చని ఎంపిపి కళ్ళం వీర భాస్కరరెడ్డి తెలిపారు. సోమవారం మండలంలోని నార్నెపాడు గ్రామంలో స్వచ్ఛ రథాన్ని నరసారావు పేట పార్లమెంటు తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు దరువురి నాగేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు బత్తుల నాగేశ్వరరావు తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు. నాయకులు దరువూరి నాగేశ్వరరావు, బత్తుల నాగేశ్వరరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం పారిశుధ్యం పై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందన్నారు. స్వర్ణాంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తుందని వారు వివరించారు. ముందుగా స్వచ్ఛ రథాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పి రత్నం డిప్యూటీ ఎంపీడీవోలు, పంచాయతీ కార్యదర్శులు, కూటమి అనుబంధ సంఘాల బాధ్యులు తదితరులున్నారు.

# అంగన్ వాడీ నిర్మాణం కోసం అర్జీ

- అంగన్వాడీ భవన నిర్మాణాన్ని పూర్తి చేసేందుకు రూ.10 లక్షలు మంజూరు
- సత్వరం స్పందించిన కలెక్టర్ కృతిక శుక్ల



**ముప్పాళ్ల మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో అంగన్వాడి భవనం 2018 లో ఫౌండేషన్ లెవెల్ వరకు నిర్మాణం జరిగి ఆర్థాంతరంగా ఆగిపోయింది. ప్రభుత్వాలు, పాలకులు మారిన నిర్మాణం కొనసాగకపోవడంతో ఎస్సీ కాలనీవాసులు పల్నాడు జిల్లా కలెక్టరేట్లో సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో అర్జీ దాఖలు చేశారు. ఈ సందర్భంగా జై భీమ్ జై జీవన్ సేవా ఫౌండేషన్ చైర్మన్ కందుల సుబ్బారావు (జార్జ్) అంగన్వాడి పరిస్థితిపై కలెక్టర్ కు వివరిస్తూ... ఎస్సీ కాలనీలోని మాదిగ పల్లెలో అంగన్వాడి భవనం కోసం అప్పటి పంచాయతీ 2017 లో తీర్మానించారు. 2018 లో మూడు సెంట్లలో అంగన్వాడి భవనం ప్రారంభమైనది. ఫౌండేషన్ లెవల్ కు వచ్చిన తర్వాత ఎన్నికలు రావడంతో ఆ భవనాన్ని మధ్యం తరంగా ఆగిపోయింది. ఇంకా వైసీపీ ప్రభుత్వం ఈ భవన నిర్మాణాన్ని ముందుకు తీసుకుపోలేదు ప్రస్తుతం అంగన్వాడీ భవనం లేక వేరే అద్దె బిల్డింగుల్లో అంగన్వాడి కేంద్రాన్ని నిర్మిస్తున్నారు. అయితే మేము పలుమార్లు అర్జీలు పెట్టగా మండలం ఎంపీడీవో, సిడిపిఓ, ఇతర అధికారులు అనేక సార్లు వచ్చి అంగన్వాడీ బిల్డింగు స్థలాన్ని చూసి ఫోటోలు దిగిపోవడం తప్ప ఏ విధమైన నిర్మాణం ముందుకు తీసుకుపోలేదన్నారు. ప్రభుత్వ అధికారులు నిధులు లేవని సాకు లు చెబుతున్నారన్నారు. చిన్నపిల్లలు ఇబ్బంది పడుతున్నారని వివరించగా.. సత్వరం స్పందించిన కలెక్టర్ ఐసిడిఎస్ పంచాయతీరాజ్ అధికారులు తెలిపించి ఇప్పటివరకు ఏం చేస్తున్నారని దగ్గర లేకపోతే కలెక్టర్ దుష్టికి తీసుకురాకుండా ఎందుకు తాత్సరం చేశారని సున్నితంగా మందలిస్తూ జిల్లా గ్రాంట్ నుంచి అంగన్వాడి భవన నిర్మాణానికి రూ. 10 లక్షలు మంజూరు చేస్తున్నానని హామీ ఇచ్చారు. వెంటనే పనులు ప్రారంభించాలని అధికారులకు ఆదేశించారు. కలెక్టర్ స్పందన పట్ల జై భీమ్ జై జీవన్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు పందల సుబ్బారావు, కాలనీవాసులు కృతజ్ఞతలు తెలియజేశారు. అర్జీ అందించిన వారిలో పి. రామారావు, తిమోతి, జక్రయ్య, ఎమ్మార్పీఎస్ నాయకులు, ఫౌండేషన్ సభ్యులు తదితరులున్నారు.

# శాంతి స్థాపనే రోటరీ లక్ష్యం



**తెనాలి మేజర్ న్యూస్ :** రోటరీ ఇంటర్నేషనల్ శాంతి నిర్మాణం, సంఘర్షణ నివారణను తమ ప్రధాన లక్ష్యంగా ప్రపంచవ్యాప్తంగా ఘర్షణల మూల కారణాలను పరిష్కరించటానికి సేవలు అందిస్తుందని రోటరీ డిస్టిక్ 3150 అసిస్టెంట్ గవర్నర్ ఈదర వెంకట పూర్ణ చంద్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక నల్లమోతు చెంచు రామానాయుడు మున్సిపల్ హై స్కూల్ నందు మానవ శాంతి చిహ్నం ఆకృతిని స్కూలు విద్యార్థి విద్యార్థులు ప్రదర్శించి ప్రపంచ శాంతి కోసం తమ వంతు పాత్రను నిర్వహించారు. శాంతి నిర్మాణం సంఘర్షణ నివారణ లో భాగంగా రోటరీ క్లబ్ ఆఫ్ తెనాలి వైకుంటపురం ఈ కార్యక్రమాన్ని చేపట్టింది. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షుడు నల్లూరి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రోటరీ పీస్ ఫెలోషిప్ల శాంతి కేంద్రాల ద్వారా విద్యను స్థానిక ప్రాజెక్టుల ద్వారా సామరస్యాన్ని పెంపొందిస్తూ పేదరికం వివక్ష, వనరుల అసమానతలను తొలగించడం ద్వారా సుస్థిర శాంతికి కృషి చేస్తుందని వనరుల పంపిణీలో లోపాలు వంటి ఘర్షణలకు దారి తీసే పరిస్థితులను తగ్గించడానికి రోటరీ సభ్యులు ప్రాజెక్టులను చేపడుతున్నట్లు పేర్కొన్నారు. రోటరీ క్లబ్ ఆఫ్ తెనాలి వైకుంఠపురం ప్రెసిడెంట్ ఎలెక్ట్ గుమ్మడి సరోజి బాబు (ప్రసాద్) మాట్లాడుతూ శాంతి అంటే కేవలం యుద్ధం లేకపోవడం కాదని అది సామాజిక న్యాయం విద్య ఆరోగ్యకరమైన పర్యావరణం, కమ్యూనిటీ ల మధ్య సద్భావన పెంపొందించడం అని రోటరీ నమ్ముతున్నట్లు వివరించారు. తొలుత చెంచు రామానాయుడు ఉన్నత పాఠశాలలో విద్యార్థులు మానవ శాంతి చిహ్నం ఆకృతిని పీస్ అనే శాంతి పదాన్ని భంగిమలతో నిర్వహించారు. కార్యక్రమాన్ని పాఠశాల డ్రాయింగ్ మాస్టర్ బెల్లంకొండ వెంకట్ ఆధ్వర్యంలో జరిగింది. అనంతరం 121 వ వార్షికోత్సవం జరుపుకుంటున్న రోటరీని పురస్కరించుకొని ఇంటర్నేషనల్ పాఠశాల హెచ్ఎం కరీముల్లా, ఇన్చార్జి హెచ్ఎం రుద్ర సంపూర్ణల సహకారంతో రోటరీ వార్షికోత్సవాన్ని నిర్వహించారు. పీస్ బిల్డింగ్ అండ్ కాంప్లెక్స్ ప్రివెన్షన్ మంత్ లో భాగంగా విద్యార్థినీ విద్యార్థులకు డ్రాయింగ్ పోటీలు నిర్వహించడం జరిగింది. కార్యక్రమాన్ని క్లబ్ కార్యదర్శి గుమ్మడి వెంకటనారాయణ పర్యవేక్షించారు. ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు క్లబ్ సభ్యులు, ఇంట్రాక్ట్ క్లబ్ సభ్యులు, ప్రభృతులు పాల్గొన్నారు.

# కౌలురైతులందరికీ గుర్తింపు కార్డులు ఇచ్చి రుణాలు ఇవ్వాలి

- కౌలు రైతుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పాశం రామారావు

**గుంటూరు మేజర్ న్యూస్ :** భూ యజమాని సంతకంతో నిమిత్తం లేకుండా




కౌలురైతులందరికీ గుర్తింపు కార్డులిచ్చి, వెంటనే పంట ఋణాలు మంజూరు చేయాలని, అన్నదాత సుఖీభవ కౌలురైతులందరికీ వర్తింప చేసి 20 వేల రూపాయలు ప్రతి కౌలురైతుకు ఇవ్వాలని, లేకపోతే ఆందోళనను ఉధృతం చేస్తామని కౌలు రైతుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పాశం రామారావు హెచ్చరించారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద రైతు, కౌలురైతు, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో కౌలురైతుల సంఘం జిల్లా అధ్యక్షులు బొట్ల రామకృష్ణ అధ్యక్షతన జరిగిన ధర్నాలో పాశం రామారావు పాల్గొని మాట్లాడుతూ సాగుభూమిలో 70 శాతం భూమిని కౌలు రైతులే సాగు చేస్తున్నారని, ఎన్నికలకు ముందు కూటమి పార్టీలు తాము అధికారంలోకి వస్తే యజమాని సంతకంతో నిమిత్తం లేకుండా ప్రతి కౌలురైతుకు గుర్తింపు కార్డు మంజూరు చేసి, ఋణాలు ఇస్తామని వాగ్దానం చేశారని గుర్తుచేశారు. అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు కావస్తున్నా కౌలురైతులను పట్టించుకోవటం లేదని, ఇటీవల ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్లో కౌలురైతుల ప్రస్తావనే లేదని అన్నారు. అన్నదాత సుఖీభవ పథకాన్ని సాగు చేస్తున్న కౌలురైతులకు వర్తింప చేయకపోవడం అన్యాయమని వాపోయారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన పంటల బీమా నష్టపరిహారాలను కౌలురైతులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. జిల్లాలో అర్హులైన పేదలందరికీ ఇళ్ళ స్థలాలు, ఇళ్ళ పట్టాలు మంజూరు చేయాలని, పెదకాకాని సుందరయ్య నగర్, ఆత్మకూరు నిమ్మగడ్డ రామ్మోహనరావు నగర్, కాజ పుల్లయ్య నగర్, గుంటూరు ప్రగతినగర్, సుందరయ్య నగర్ కాలనీలలో ప్రభుత్వ భూములలో ఇళ్ళు వేసుకొని నివాసం ఉంటున్న పేదలకు వెంటనే ఇళ్ళ పట్టాలు ఇవ్వాలని కోరారు. గుంటూరు ఛానల్ను పర్చూరు వరకు పొడిగించేందుకు, నల్లమడ వాగు ఆధునీకరణకు నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఈమని అప్పారావు మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసే కేంద్ర ప్రభుత్వ కుట్రను తిప్పికొట్టాలని, పాత చట్టాన్ని కొనసాగిస్తూ 200 పని దినాలు కల్పించాలని, కనీస వేతనం రోజుకు 600 రూపాయలు ఇవ్వాలని, జిల్లాలోని లంక భూములను సాగు చేసుకుంటున్న పేదలకు పట్టాలివ్వాలని కోరారు. కౌలురైతుల సంఘం జిల్లా కార్యదర్శి మన్నవ మల్లేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రాజధాని నిర్మాణానికి, రోడ్లకు, రైల్వే లైన్కు, పారిశ్రామిక అవసరాలకు ఇబ్బడి, ముబ్బడిగా భూ సేకరణ చేస్తుందని, 2013 భూ సేకరణ చట్టం ప్రకారం ప్రస్తుత మార్కెట్ ధర ప్రకారం నష్టపరిహారం ఇవ్వాలని కోరారు. ధర్నా కార్యక్రమంలో కౌలురైతుల సంఘం నాయకులు ప్రకాశరావు, రాజేంద్ర, పల్లె కృష్ణ, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు బాలరాజు, బి. కోటేశ్వరి, భద్రయ్య, రైతుసంఘం నాయకులు సాంబిరెడ్డి, కొత్తా శివరావు, కాకుమాను నాగేశ్వరరావు, సిఐటియు నాయకులు యన్. శివాజి తదితరులు పాల్గొన్నారు.

# తెనాలిలో న్యాయవాదులు విధుల బహిష్కరణ



**తెనాలి మేజర్ న్యూస్ :** కర్నూల్ లో న్యాయవాదిపై సీఐ దాడిని నిరసిస్తూ తెనాలిలో న్యాయవాదులు సోమవారం విధులు బహిష్కరించారు. కర్నూల్ బార్ అసోసియేషన్ లో న్యాయవాదిగా పనిచేస్తున్న పవన్ కుమార్ ను సీఐ విక్రమ సింహ విచక్షణా రహితంగా దాడిని ఖండించారు. ఓ కేసు విషయంలో మాట్లాడేందుకు పోలీస్ స్టేషన్ కు వెళ్లిన న్యాయవాదిపై అసభ్యంగా ప్రవర్తించి దాడికి పాల్పడిన సీఐపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. భవిష్యత్ లో ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా పోలీస్ ఉన్నతాధికారులు తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. న్యాయవాదిపై దాడి న్యాయవ్యవస్థపై దాడిగా పేర్కొన్నారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ నాయకులు, పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

# 8 వ రోజు కొనసాగుతున్న నిరవధిక సమ్మె



**వినుకొండ మేజర్ న్యూస్ :** స్తంభించిన సహకార సేవలు వినుకొండ జీడీసీసీ బ్యాంకు దగ్గర ధర్నా సొసైటీ ఉద్యోగులు రాష్ట్రవ్యాప్తంగా వారి డిమాండ్లను నెరవేర్చాలని ఈనెల 24వ తేదీ లోపు ప్రభుత్వ పెద్దలు వారి యూనియన్ పిలిచి చర్చలు జరపకపోతే 25వ తారీకు నుంచి ఆమరణ దీక్షకు కూర్చోవడానికి సిద్ధంగా ఉన్నారని రాష్ట్ర సహకార ఉద్యోగుల సంఘం జేఏసీ నాయకులు యేరువ వెంకటనారాయణ తెలిపారు. 2019లో విడుదల చేసిన 36 జీవోను పూర్తిస్థాయిలో అమలు చేయాలని, గ్రాడ్యుటిని చట్టప్రకారం ఇవ్వాలని, ఉద్యోగ పదవి విరమణ వయోపరిమితి 60 నుంచి 62 కు పెంచాలని, డ్యూటూపద్దులను ఎత్తివేయాలన, 2019 తర్వాత చేరిన ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని వారు డిమాండ్ చేసియున్నారు. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి పోకా కోటేశ్వరరావు ఉమ్మడి గుంటూరు జిల్లా ఉపాధ్యక్షులు జాలాది నాగప్రసాద్, ఉద్యోగులు పాల్గొన్నారు.

# నకిలీ సిగరెట్ల దందా

- విజిలెన్స్ దాడుల్లో పట్టుబడిన నాణ్యతలేని సిగరెట్లు
- సత్తెనపల్లిలో పొగరాయుళ్లకు సెగ
- రూ.3,31,060 విలువైన నకిలీ సిగరెట్లను
- స్వాధీనం చేసుకున్న విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు





**సత్తెనపల్లి మేజర్ న్యూస్ :** "కాదేది కల్తీకి అనర్హం అన్నట్లు" తాగే పాలు, తినే ఆహార పదార్థాలు అన్ని కల్తీ చేస్తున్న అక్రమ వ్యాపారులు చివరకు గుప్పు గుప్పు మని పీల్చే సిగరెట్ల ను సైతం వదిలిపెట్టలేదు. నాణ్యతలేని అనధికార బ్రాండ్లను విక్రయిస్తూ అడ్డంగా దొరికిపోయారు. గుంటూరు విజిలెన్స్ & ఎన్ఫోర్స్మెంట్ (వి అండ్ ఇ) బృందం, రెవెన్యూ అధికారులతో కలిసి, పట్టణంలోని వడ్డవల్లి ఆంజనేయ స్వామి ఆలయం వెనుక బజార్లోని 15వ వార్డుకు చెందిన నోముల కోటేశ్వరరావు ఇంట్లో తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలో, నోముల కోటేశ్వరరావు తన ఇంట్లో బిల్లులు లేకుండా అనధికారిక, నాసిరకం సిగరెట్లను నిల్వ చేసి విక్రయిస్తున్నట్లు తేలిందని విజిలెన్స్ ఎన్ఫోర్స్ మెంట్ ఇన్స్పెక్టర్ కే.చంద్ర శేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూనాణ్యతలేని నాసిరకం, వీటి వలన ప్రజలకు తీవ్రమైన ఆరోగ్య ప్రమాదాన్ని కలిగిస్తాయి. సిగరెట్లకు చిత్రపరమైన ఆరోగ్య హెచ్చరిక లేదు, ఎటువంటి చెల్లుబాటు అయ్యే అనుమతులు లేవు. ఇది సి ఓ పి టి ఏ చట్టాన్ని ఉల్లంఘించిందన్నారు. ఈ సిగరెట్లు నోముల కోటేశ్వరరావు పట్టణంలో నివసించే ఉయ్యూరు సుబ్బారావు గుప్తా (ఉయ్యూరు సుబ్బారావు గుప్తా) నుండి ఈ సిగరెట్లను కొనుగోలు చేస్తున్నట్లు అంగీకరించారని తెలిపారు. ఈ విషయంలో, రూ. 3,31,060 ల విలువైన మొత్తం ఆరు రకాల అనధికార సిగరెట్లను (జీటీపీల్ విమల్, డీజే ఆర్ యు యం,బ్లాక్, గోల్డ్ విమల్, జీటీపీల్ విమల్, గోల్డ్ సాండ్ పలాన్స్) స్వాధీనం చేసుకున్నారు. పైన పేర్కొన్న వ్యక్తులు నోముల కోటేశ్వరరావు, ఉయ్యూరు సుబ్బారావు గుప్తాపై పట్టణ పోలీస్ స్టేషన్లో క్రిమినల్ కేసు నమోదు చేయటం జరుగుతుందని వారు వివరించారు. ఈ తనిఖీలలో అసిస్టెంట్ జియలజిస్ట్ అనిల్ బాబు, సబ్ ఇన్స్పెక్టర్ కె అమీర్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్.లక్ష్మినారాయణ, రీజనల్ మేనేజర్, ఫోన్ నెం. 63011 07116

## మున్సిపల్ కార్మికుల సమస్యలపై ధర్నాను జయప్రదం చేయండి పల్లె కృష్ణ



**తాడేపల్లి మేజర్ న్యూస్ :** రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మంగళవారం విజయవాడ ధర్నా చౌక్ లో జరుగు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సిఐటియు తాడేపల్లి మండల కార్యదర్శి పల్లె కృష్ణ పిలుపునిచ్చారు. ఈ మేరకు సోమవారం ఉదయం ఎంటిఎంసి పరిధిలోని కుంచనపల్లి, వడ్డేశ్వరం, కొలనుకొండ, గుండె మెడ గ్రామాలలో పారిశుద్ధ్య కార్మికులతో ఆయన సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికులకు కనీస వేతన చట్ట ప్రకారం జీతాలు ఇవ్వాలని అన్నారు. చాలీచాలని జీతాలతో పనిచేస్తున్న కార్మికులకు కనీస సౌకర్యాలు అయిన సబ్బులు, నూనెలు, గ్లౌజులు ఇవ్వడం లేదని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల అనే పేరుతో సంక్షేమ పథకాలు కూడా అందడం లేదని ఆయన విమర్శించారు. పని ప్రదేశాలలో భద్రత లేకుండా పనిచేస్తున్న కార్మికులకు పని భద్రత కల్పించి, మున్సిపల్ కార్మికుల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని సిఐటియు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుందన్నారు. మున్సిపల్ కార్మికుల సమస్యలపై విజయవాడలో జరుగు ధర్నాలో కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీ మున్సిపల్ పారిశుద్ధ్య కార్మిక సంఘం తాడేపల్లి మండల కార్యదర్శి మేకల డేవిడ్, పారిశుద్ధ్య కార్మిక సంఘం నాయకురాలు కృష్ణ తులసి, కోటేశ్వరి, ఇసాక్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## రహదారుల నిర్మాణం కు శంకుస్థాపన



**గుంటూరు రూరల్ మేజర్ న్యూస్ :** పెదనందిపాడు మండలం అబ్బినేనిగుంట వారి పాలెం అడ్డరోడ్డు నందు, రూ.6.70 కోట్ల వ్యయంతో పాత మద్రాసు వద్ద రోడ్డు నుండి వయా గౌరిజవోలుగుంట పాలెం, రావిపాడు, వంగిపురం మీదుగా వల్లూరు వరకు 10.54 కిలోమీటర్ల రోడ్డు, వట్టిచెరుకూరు నుండి పాంద్రంపాడు వరకు 6.43 కిలోమీటర్ల రోడ్డులకు ప్రత్తిపాడు నియోజకవర్గ శాసనసభ్యులు డా.బూర్ల రామాంజనేయులు సోమవారం శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ... రాష్ట్ర సమగ్ర అభివృద్దే ప్రభుత్వం యొక్క ప్రధాన ధ్యేయం, ప్రధాన లక్ష్యం. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించింది. ఈ సందర్భంగా గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, గౌరవ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి, గౌరవ కేంద్రం మంత్రివర్యులు పెమ్మసాని చంద్రశేఖర్ కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. రోడ్ల వలన ముఖ్యంగా రైతులకు, ప్రజలందరికీ ప్రయాణం సులభతరం అవుతుంది. ప్రత్తిపాడు నియోజకవర్గ పరిధిలోని ప్రతి గ్రామంలో లోని రోడ్లను, ఇతర సమస్యలను పరిష్కారం చూపడం జరుగుతుంది అన్నారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, అభిమానులు,కార్యకర్తలు, స్థానిక ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



## బొల్లా కి మతిభ్రమించి మాట్లాడుతున్నాడు అంటున్న
### - మార్కెట్ యార్డ్ చైర్మన్ మీసాల మురళి యాదవ్




**వినుకొండ మేజర్ న్యూస్ :** వినుకొండకు సీఎం వరాలు ప్రకటిస్తే జీర్ణించుకోలేక వైసీపీ విమర్శలు కోట్లు విలువచేసే ఎన్ఎస్పి స్థలాన్ని 2019 లో ఋన్సిపాలిటీకి అప్పగించింది చీఫ్ విప్ జీవి 100 పడకల ఆసుపత్రికి 45 కోట్లు తెస్తే 3 ఏళ్ల ఏమి చేసావు బొల్లా సొంత భూములకు ప్రజాధనంతో రోడ్లు వేసుకొని మోసం చేసిన బ్రహ్మనాయుడు పట్టణ శాశ్వత త్రాగునీటి పథకానికి 210 కోట్లు తెచ్చిన జీవి బ్రహ్మనాయుడు అసత్య ఆరోపణలు మానుకోవాలి స్వర్ణాంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా వినుకొండకు వచ్చిన సీఎం చంద్రబాబు నాయుడు వరాలు ప్రకటిస్తే జీర్ణించుకోలేక బొల్లా బ్రహ్మనాయుడు మతిభ్రమించి అసత్య ఆరోపణ చేయడం సరికాదని టిడిపి నాయకులు తీవ్రంగా ఖండించారు. మంగళవారం చీఫ్ విప్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో టిడిపి నాయకులు పెమ్మసాని నాగేశ్వరరావు, షమీంఖాన్, మీసాల మురళి, రాపర్ల జగ్గారావు, పల్లె మీసాల దాసయ్య లు మాట్లాడారు. ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు వినుకొండ అభివృద్ధికి పాటుపడుతుంటే బొల్లా బ్రహ్మనాయుడు అక్కస్ తో చేస్తున్న విమర్శలు నియోజకవర్గ ప్రజలు ఛీ కొడుతున్నారని అన్నారు. వినుకొండ పట్టణానికి శాశ్వతంగా త్రాగునీటి సమస్యను పరిష్కరించేందుకు నాడు ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అప్పటి కేంద్ర మున్సిపల్ శాఖ మంత్రి వెంకయ్య నాయుడు వద్దకు వెళ్లి నిధులు తీసుకురావడం జరిగిందన్నారు. వినుకొండ మున్సిపాలిటీ అభివృద్ధికి, ఆదాయాన్ని పెంచేందుకు కోట్లు విలువచేసే 21.22 ఎకరాల ఎన్ఎస్పి స్థలాన్ని మున్సిపాలిటీకి బదలాయింపజేసి, అభివృద్ధికి 146 జీవోను 2019లో తీసుకువచ్చింది జీవి ఆంజనేయులు అని చెప్పారు. వినుకొండకు 100 పడకల ఆసుపత్రి ప్రతిపాదన చేసి ప్రభుత్వానికి నివేదిక పంపింది ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అని స్పష్టం చేశారు. అలాగే పట్టణ శాశ్వత త్రాగునీటి పథకానికి 210 కోట్లు నిధులు తీసుకురావడం జరిగిందన్నారు. ఎన్ఎస్పి కాలువ కట్టపై సిసి రోడ్లు నిర్మాణం చేపట్టడం, పట్టణంలో 200 కుళాయి కనెక్షన్ ఇవ్వటం, వార్డుల్లో సిసి రోడ్ల నిర్మాణం, డ్రైనేజీలు ఇలా అనేక అభివృద్ధి కార్యక్రమాలు జీవి ఆంజనేయులు ఎమ్మెల్యే హయాంలోనే జరిగాయన్నారు. ఎన్ఎస్పి స్థలాన్ని వైసిపి హయాంలో మున్సిపాలిటీకి అప్పగించామని బొల్లా బ్రహ్మనాయుడు చెప్పడం అవివేకమని, 2019 కాకుండా అంతకుముందు మీరు జీవో ఏమైనా తెచ్చార అని ప్రశ్నించారు. 100 పడకల ఆసుపత్రికి 45 కోట్లు నిధులు తెచ్చామని చెప్పడం విడ్డూరంగా ఉందని, 2022 లో నీవు నిధులు తెస్తే మూడేళ్లలో ఆసుపత్రి నిర్మాణం పూర్తి చేయొచ్చు కదా అని ప్రశ్నించారు. అధికరణ అడ్డం పెట్టుకొని మీ సొంత ఆస్తులకు విలువలు పెంచుకునేందుకు ప్రజాధనంతో రోడ్లు వేసుకొని ప్రజలను మోసం చేసి దోచుకోవడం తప్ప నీవు చేసిన అభివృద్ధి ఏంటి అని ప్రశ్నించారు. పండించిన పంటకు గిట్టుబాటు ధర అడిగినందుకు రైతుపై చెప్పుతో దాడి చేసి మీ బినామీలతో తప్పుడు కేసు పెట్టి జైల్లో పెట్టించిన నీచమైన చరిత్ర నీది అని ఎద్దేవా చేశారు. మా నాయకుడు జీవి ఆంజనేయులుపై అసత్య ఆరోపణలు, నిరాధారణమైన విమర్శలు చేస్తే సహించేది లేదని వారు హెచ్చరించారు.

## సంత్ గాడ్గే బాబా 150వ జయంతి

**పిడుగురాళ్ల మేజర్ న్యూస్ :** పిడుగురాళ్ల పట్టణంలో రజక సంఘం నాయకుడు శెట్టిపల్లి పూర్ణచంద్రరావు ఆధ్వర్యంలో సంత్ గాడ్గే బాబా 150వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రజక నాయకుడు శెట్టిపల్లి పూర్ణచంద్రరావు మాట్లాడుతూ.. మీ పిల్లలని చదివించండి, చదువుకు డబ్బు లేకుంటే మీకున్న అలవాటుల్లో ఒకటి మానుకోండి, పిల్లల్ని మాత్రం బడికి పంపించండి, పిల్లల్ని బడికి పంపించడమే పుణ్యం. చదువుకు దూరం చేయడమే పాపం ప్రజల దగ్గర భౌతిక మలినాల్ని మానసిక మలినాలను తొలగించి మీ పరిశుభ్రత మీ అసలైన దైవం, మీ చదువే మీ బ్రతుకు కు వెలుగు, ఆత్మగౌరవం అనే ప్రకటించిన హేతువాది, అభినవ బుద్ధుడు మహనీయుడు సంత్ గాడ్గే బాబా అన్నారు. భీమవరపుకోటేశ్వరరావు మాట్లాడుతూ.. జింగ్ రాశి సక్కుబాయి అనే చాకలి దంపతులకు పుట్టిన దేవిదాస్ దేబూజి అనే బాలుడే గాడ్గే బాబాగా ప్రసిద్ధి చెందాడు. పొద్దున్నే చేతిలో చీపురుతో వీధులన్నీ ఊడుస్తూ శ్రామిక జనానికి పొద్దంతా ఏదో ఒక పనిలో ఆశ్రఅయి మట్టి మూకుడు తలపై పెట్టుకుని బిక్షగాడిగా గ్రామాల్లో ఆహారం స్వీకరిస్తూ తిరుగుతూ సాయంత్రం కీర్తన ద్వారా ప్రజల్లో సైతం నింపిన వ్యక్తి సొంత గాడ్గే బాబా అన్నారు. కొచ్చర్ల వాసు మాట్లాడుతూ.. చదువు లేక మద్యపానానికి గురై చిన్నప్పుడే తండ్రి పోతే దగ్గరలోనే దాపురే గ్రామంలో మేనమామ దగ్గర ఆశ్రయం పొంది వ్యవసాయం చేసుకుంటూ పశువులు కాసే చోట మిత్రులతో కలిసి భోజనం చేస్తూ కీర్తనలు మొదలుపెట్టి చుట్టుపక్కల వాళ్లలో మంచి గుర్తింపు



తెచ్చుకున్నాడు, అన్యాయంగా తన మేనమామ భూమిని కబ్జా చేయాలని చూసినా షావుకారిని, గుండాలని ఒక్కడే తరిమి కొట్టడం తెలంగాణలో శాఖల ఐలమ్మ పోరాటం గుర్తుచేసింది. 15 సంవత్సరాల వయసులో ఉంటా బాయ్ అని పెళ్లి చేసుకున్న గాడ్గే పాప తన భజన కీర్తనల ద్వారా ప్రజల్ని ప్రభావితం చేసి మందు తాగటం మాంసాహారం తినటం మాన్పించి పశువులను వధించడానికి ఆపించి పేద వాళ్ళందరూ కులాంతర పొలాలకతీతంగా పంపండి భోజనాలు పెట్టించి సామాజిక సామరాతిని సాధించారు. ప్రజల్లో మూఢనమ్మకాల నిర్మూలనకు కృషి చేస్తూనే తన చుట్టూ సమాజంలో మార్పు తేవాలని ఒంటరి జీవితమే మేలని 19శీ5 ఫిబ్రవరి 1 కేవలం చినిగిన దోతి కట్టుకొని ఒక చేతిలో మట్టి మూకుడు ఇంకో చేతిలో కట్టే పట్టుకొని సామాజిక ప్రవర్తన కోసం భార్య పిల్లల్ని ఇల్లు వదిలాడు అన్నారు. ఈ కార్యక్రమంలో రావులపల్లి చిరంజీవి, గరికపాటి బుల్లి (వెంకటేశ్వర్లు), సుంకుల నరేంద్ర, కొత్తపల్లి సైదులు తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా చైతన్య కళా స్రవంతి వార్షికోత్సవం
### పలువురికి చైతన్య కళా స్రవంతి విశిష్ట సేవా పురస్కారాలు ప్రధానం



**సత్తెనపల్లి మేజర్ న్యూస్ :** చైతన్య కళా స్రవంతి ఆధ్వర్యంలో 47 వ వార్షికోత్సవ సందర్భంగా ఆదివారం పట్టణంలోని సరస్వతీ శిశు మందిరంలో పాటల పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో మొత్తం 62 మంది హాజరయ్యారు. జాతీయస్థాయి తెలుగు సినిమా పాటల పోటీలు ట్రాక్ ఆధారంగా షేక్ షకీల బేగం కళావేదిక నందు నిర్వహించారు పోటీలలో పాల్గొన్న విజేతలకు.. మొదటి బహుమతిగా సిహెచ్ సుబ్బారావు పెనుగొండ రూ 5 వేల నగదు, షీల్డ్, రెండో బహుమతిగా ఏ రాజు తణుకు రూ.. 3 వేలు నగదు షీల్డ్, మూడవ బహుమతిగా దుర్గాప్రసాద్ హైదరాబాద్ కు రూ.2000 వేలు షీల్డ్ అందించారు. మరో పదిమందికి ప్రత్యేక బహుమతిగా ఒక్కొక్కరికి వెయ్యి రూపాయలు నగదును, షీల్డ్ ప్రోత్సాహక బహుమతులుగా, మరో 15 మందికి షీల్డ్ మాత్రమే అందించారు. ఈ సందర్భంగా 2026 చైతన్య కళా స్రవంతి విశిష్ట సేవా పురస్కార గ్రహీతలు ఏ. శ్యాంబాబు సబ్ ట్రెజరీ ఆఫీసర్, మంగళగిరి.ఎన్. శ్రీనివాసరావు గ్రేడ్ -2 ప్రధానోపాధ్యాయులు, అనిగండ్లపాడు. అంగిరేకుల వెంకట ప్రసాదుబాబు, స్కూల్ అసిస్టెంట్, బయాలజీ, జి.ప.ఉ.ప బుగ్రిపాలెం. గుడిపూడి సత్యనారాయణ, స్కూల్ అసిస్టెంట్ ఇంగ్లీష్, జి.ప.ఉ.ప మందడం. వనిమిరెడ్డి విజయకుమార్, స్కూల్ అసిస్టెంట్ హిందీ, జి.ప.ఉ.ప రాయపూడి. కుందా శ్రీరామ శేషవెంకట శాస్త్రి ప్రధానోపాధ్యాయులు, ఎం.పి.పి. స్కూల్, బుట్టాయగూడెం.ఆలేటి భూషణం, మల్టీపర్పస్ హెల్త్ సూపర్వైజర్, పిడుగురాళ్ళ. బెల్లంకొండ నాగసాయి ప్రసాద్, జోనల్ చైర్మన్ రోటరీ క్లబ్, సత్తెనపల్లి. పుల్లగూర దిబ్బయ్య మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల (ఖీజ), రాయపూడి. నంబూరి సుజాత కుమారి, రిటైర్డ్ ఉపాధ్యాయురాలు, నంబూరు లను ఘనంగా సత్కరించి పురస్కారం అందజేయడం జరిగింది.. బహుమతుల సభకు అధ్యక్షుడిగా లైన్ కమతం శ్రీనివాసరావు వ్యవహరించారు.. ముఖ్యఅతిథిగా డాక్టర్ మామిళ్ళపల్లి మధుసూదనరావు విశిష్ట అతిథులుగా, డాక్టర్ లేళ్ల అయోధ్య కృష్ణ,డాక్టర్ వి.వి. భాను కాశ్యఫ, పోతుగంటి రామకోటేశ్వరరావు, కంబాల వెంకటేశ్వరరావు. ప్రముఖ లాయర్ బాపయ్య చౌదరి, పిన్నమనేని పాములయ్య, తవిటి భవన్నారాయణ, సత్యనారాయణ, గంటా శ్రీనివాసరావు, కల్లూరి నాగ బ్రహ్మచారి, కాటుమానురావీదు, డ్రైవర్ బాబు తదితరలీ కార్యక్రమంలో పాల్గొన్నారు. చైతన్య కళా స్రవంతి సంస్థ అధ్యక్షులు లైన్ కమతం శ్రీనివాసరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ అనుమోల మహేశ్వర రావు, ట్రెజరర్ సుభాని లు ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

# పట్టుదలతో పీ హెచ్ డి సాధించిన డాక్టర్ కోసూరి శ్రీలక్ష్మి

## - ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్






**పెదకాకాని మేజర్ న్యూస్ :** పట్టుదల ఉంటే ఎన్ని ప్రతికూల పరిస్థితులు అయినా ఎదుర్కొని విజయం సాధించవచ్చు అని పొన్నూరు నియోజకవర్గం పెద్దకాకాని మండలం పెదకాకాని గ్రామానికి చెందిన డాక్టర్ కోసూరి శ్రీలక్ష్మి నిరూపించారని పొన్నూరు శాసనసభ్యులు ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ పేర్కొన్నారు విద్యను మించిన వెలుగు కిరణం మరొకటి లేదనే విషయం మనందరికీ తెలుసునని ఈ విషయాన్ని అణువణువునా నింపుకొని నిరుపేద కుటుంబంలో పుట్టిన శ్రీలక్ష్మి డిగ్రీ వరకే చదివి వివాహ అనంతరం కూడా ఓ గృహిణిగా ఇద్దరు బిడ్డలకు తల్లిగా తన బాధ్యతలు నిర్వహిస్తూనే మరోపక్క పట్టుదలతో చదివి పెళ్లయిన ఏడేళ్ల తర్వాత తిరిగి పుస్తకం పట్టి ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో ఎంఎస్సీ పూర్తి చేసి ప్రతిష్టాత్మకమైన విట్ ఏపీ యూనివర్సిటీ నుండి డాక్టర్ కోసూరి శ్రీలక్ష్మి గణిత విభాగంలో పీహెచ్డీ పట్టా పొందటం అభినందనీయమని ఉన్నత విలువలు కలిగిన వివిఐటి యూనివర్సిటీలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా ఉద్యోగం సాధించడం ఆమె పట్టుదలకు ప్రతిభాపాటవులకు నిదర్శనమని ఆయన పేర్కొన్నారు పీహెచ్డీ పట్టా చదువుకు ఒక అర్హత మాత్రమే కాదని ఆమె పట్టుదలకు ఎన్నో సంవత్సరాల కృషి పరిశోధనాత్మక దృక్పథానికి అంకితభావానికి నిదర్శనమని ఆయన అన్నారు ఆదివారం స్థానిక ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ ను మర్యాద పూర్వకంగా ఆయన నివాసంలో భర్త కోసూరి నాగాంజనేయులు మామ పెదకాకాని శ్రీ గంగా భ్రమరాంబ సమేత మల్లేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ కోసూరు చంద్రరావు తో కలిసి మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా డాక్టర్ కోసూరి శ్రీలక్ష్మి తనకు చదువు అంటే ఎంతో ఇష్టమని ఈ విషయాన్ని భర్త నాగాంజనేయులు మామ కోసూరి పూర్ణ చంద్రరావుకు తెలియపరచడంతో వారు పెళ్లయినప్పటికీ చదువు మధ్యలో ఆగిపోకూడదని తనను ప్రోత్సహించారని వారి ప్రోత్సాహం సహకారం వల్లే ఇది సాధ్యమైందని ఎమ్మెల్యే నరేంద్ర కుమార్ కు వివరించారు మహిళలు అన్ని రంగాల్లో ముందు ఉండాలని లక్ష్యంతో శ్రీలక్ష్మిని చదువుకునే విధంగా ప్రోత్సహించిన ఆమె భర్త నాగాంజనేయులు మామ పూర్ణచంద్రరావుని ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు ఎమ్మెల్యే ను కలిసిన వారిలో డాక్టర్ శ్రీ లక్ష్మి తో పాటు ఆమె భర్త నాగాంజనేయులు మామ కోసూరి పూర్ణచంద్రరావు బావ కోసూరి శివరామకృష్ణ పెదకాకాని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వలివేటి మురళీకృష్ణ తదితరులు ఉన్నారు.